సూర్య
17వ వసంతంలోకి
నవ దినపత్రిక
అనంతపురం జిల్లా | శ్రీ సత్యసాయి జిల్లా
శనివారం | 06 జనవరి 2024 | పేజీలు 12

పార్టీని నమ్ముకున్నందుకు మోసం చేశారని రాయదుర్గం ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. తాడేపల్లి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయం బయట శుక్రవారం ఆయన మీడియాతో తన ఆవేదనను పంచుకున్నారు. పార్టీ కోసం అహర్నిశలు కష్టపడిన తనకు చేసిన అన్యాయం మరోటి ఉండదని తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. వైయస్సార్ కుటుంబమే తమకు దేవుడి ఆరాధ్య దైవంగా భావించామన్నారు. వచ్చే ఎన్నికల్లో తమ కుటుంబం పోటీ చేసి తీరుతుందని ఆయన స్పష్టం చేశారు. తన సొంత ఊరు కళ్యాణదుర్గమని కళ్యాణదుర్గం నియోజకవర్గం బరిలో తాను ఉంటానని ధీమా వ్యక్తం చేస్తూ తన భార్య కుమారుడిలో ఎవరో ఒకరు రాయదుర్గం నియోజకవర్గం నుంచి బరిలో నిలుస్తామని ధీమా వ్యక్తం చేశారు.



ప్రజలకు సంక్షేమ పథకాలను అందించడమే ప్రధాన లక్ష్యం



- కళ్యాణదుర్గం రాయదుర్గం రెండుచోట్ల మా కుటుంబ సభ్యులు బరిలో ఉంటారు
- సర్వేల పేరుతో నిరాకరించారు
- పార్టీని నమ్ముకున్నందుకు మోసం చేశారు
- కాపు రామచంద్రారెడ్డి

# వచ్చే ఎన్నికల్లో ఖచ్చితంగా పోటీ చేస్తాం!!



**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :**

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని నమ్ముకున్నందుకు తమకు తీవ్ర అన్యాయం చేశారని తెలియజేశారు. 2012లో పార్టీ స్థాపించిన తర్వాత అధికార పార్టీ ఎమ్మెల్యేగా ఉన్నప్పటికీ తన శాసనసభ సభ్యత్వానికి రాజీనామా చేసి ఉప ఎన్నికల్లో గెలిచి వైయస్సార్ కుటుంబానికి అండగా నిలబడ్డాను కానీ తనకు అన్యాయం చేస్తారని ఏనాడు ఊహించలేదని తీవ్ర ఆవేదన చెందారు. 2014 ఎన్నికల్లో తప్పకుండా ప్రభుత్వం స్థాపిస్తాం మంత్రి పదవి అందిస్తానని జగన్మోహన్ రెడ్డి హామీ ఇచ్చారు. 2019 ఎన్నికల్లో తాను బరిలో నిలబడనని తనకు రాజకీయాలు అవసరం లేదని చెప్పినప్పటికీ ప్రభుత్వం స్థాపిస్తాం.. మంత్రి పదవి అందిస్తాన ని జగన్ హామీ ఇచ్చి తనను పూర్తిగా విస్మరించారు. ప్రభుత్వం ఏర్పడిన రెండున్నర సంవత్సరాలు దాటిన తరువాత మంత్రి పదవి కోసం ఆయనను ప్రాధేయపడగా బీసీ లకు కేటాయించాలని చెప్పి తనను నిండా ముంచారు. ప్రస్తుతం సర్వేల పేరుతో మెట్టు గోవిందరెడ్డికి రాయదుర్గం టికెట్ను అందిస్తున్నట్లు స్పష్టం చేశారు. తాను శుక్రవారం ఉదయం నుంచి తాడేపల్లి కేంద్ర కార్యాలయం వద్ద వేచి ఉన్నప్పటికీ కనీసం మాట్లాడేందుకు కూడా అవకాశం కల్పించకుండా నిర్లక్ష్యం చేశారు.

మెట్టు గోవిందరెడ్డి అనే వ్యక్తి ఏనాడూ ప్రజలలో లేరని తెలిపారు.



"సజ్జల రామకృష్ణారెడ్డి సర్వే పేరుతో టికెట్ నిరాకరించినట్లు చెప్పమని చెప్పడం చాలా బాధాకరంగా మారింది. 2019 ప్రభుత్వం స్థాపించినప్పటి నుంచి నేటి వరకు ప్రభుత్వం చేస్తున్న ప్రతి కార్యక్రమాన్ని ప్రజల్లో తీసుకెళ్లాం కానీ ఇలా వ్యవహారం సాగుతుందని కలలో కూడా ఊహించుకోలేదని తీవ్ర ఆవేదన చెందారు. తనను పూర్తిగా నమ్మించి గొంతు కోస్తారని ఊహించుకోలేదన్నారు."



మిగతా 03 ▸▸

ప్రజల దృష్టి మరల్చి పోలీసులపై

## బురద జల్లే ప్రయత్నం చేస్తే చర్యలు

**సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలపై చట్టపరంగా చర్యలు తీసుకుంటాం**

**జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్**

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :**



ప్రజల దృష్టి మరల్చి పోలీసులపై బురద జల్లే ప్రయత్నం చేస్తే చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ ఒక ప్రకటనలో తెలియజేశారు. వాట్సాప్, ఫేస్ బుక్ ,ఇన్స్టాగ్రాం, తదితర సోషల్ మీడియాలో ఇష్టానుసారంగా సత్యదూరమైన పోస్టులు పెట్టడం ప్రజల దృష్టి మర్చలడమేనని పేర్కొన్నారు. అనంతపురం కోవూరు నగర్ లోని ఓ పార్కులో గంజాయితో ఎంజాయ్ అంటూ ముందువెనుక ఆలోచించకుండా ఓ సోషల్ మీడియా గ్రూపులో పోస్టులు పెట్టారన్నారు. కోవూరు నగర్ పార్కుపైనే కాదు జిల్లాలోని అన్ని పార్కులపై ప్రత్యేక నిఘా వేశాం. గంజాయి, తదితర చట్ట వ్యతిరేక కార్యకలాపాలు జరుగకుండా, అమ్మా యిలపై ఈవ్ టీజింగ్ జరుగకుండా పోలీసులు చర్యలు చేపట్టారు. గత మూడు నెలలో 40 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకుని 40 మందిని అరెస్టు చేశాం. అనంతపురంతో పాటు గుత్తి, గుంతకల్లు ప్రాంతాలలో ప్రత్యేక నిఘా వేసి గంజాయితో సంబంధం ఉన్న వారిపై చర్యలు తీసుకున్నాము. పాత వీడియోలను మార్చి కొత్తగా జరిగినట్లు క్రియేట్ చేసి పోస్టులు పెట్టడం... అసభ్యకరంగా ఉన్న డీప్ ఫేక్ వీడియోలు పెట్టి వేధించడం చేస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. దీంతోపాటు అనవసరంగా ఎవరిపైనైనా అసత్య ప్రచారాలు చేసినా... తప్పుడు పోస్ట్ లు పెట్టినా బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి తదుపరి చట్టపరమైన కఠిన చర్యలకు ఉపక్రమిస్తామన్నారు. వ్యక్తిగత దూషణలు, కించపరిచే వ్యాఖ్యలకు దూరంగా ఉండాలని సూచించారు.

గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్

## పర్యటనను విజయవంతం చేయాలి

**పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేయాలి**

**జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి**

**బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్:**

రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ పర్యటనను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈనెల 6వ తేదీన బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించే వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ పాల్గొననుండగా, శుక్రవారం సాయంత్రం గవర్నర్ పర్యటన ఏర్పాట్లను జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్ తో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర గవర్నర్ పర్యటన కోసం పకడ్బందీగా ఏర్పాట్లను వెంటనే పూర్తి చేయాలన్నారు. ఎక్కడా ఒక చిన్న తప్పు జరగకుండా చూడాలన్నారు. ఈనెల 6వ తేదీన శనివారం మధ్యాహ్నం రాష్ట్ర గవర్నర్ బుక్కరాయ సముద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించే వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమంలో పాల్గొనడం జరుగుతుందన్నారు. గవర్నర్ పర్యటన సందర్భంగా దీన్ దయాల్ అంత్యోదయ యోజన, ప్రధాన మంత్రి ఆవాస్ యోజన, పీఎం ఉజ్వల యోజన, స్వమిత్వ, కేంద్రీయ విశ్వవిద్యాలయం, తదితర అన్ని కేంద్ర ప్రభుత్వ పథకాలకు సంబంధించిన స్టాల్స్ ఏర్పాట్లు వెంటనే పూర్తి చేయాలన్నారు.



జడ్పి ఉన్నత పాఠశాల వద్ద ఫైర్ ఇంజన్ సిద్ధంగా ఉంచాలన్నారు. పోడియం వద్ద కుర్చీల ఏర్పాట్లు, వేదిక అలంకరణ, బ్యారికేడ్ల ఏర్పాటు, గ్యాలరీలలో తాగునీటి ప్యాకెట్లు అందించడం, గ్యాలరీలను శుభ్రంగా ఉంచడం, డస్ట్ బీన్స్ ఏర్పాటు చేయడం, పబ్లిక్ టాయిలెట్ల ఏర్పాటు, తదితర అన్ని రకాల ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. జడ్పీ ఉన్నత పాఠశాలను శుభ్రంగా ఉంచాలని, ఎక్కడా చెత్త ఉండకుండా శానిటేషన్ తక్షణం చేపట్టాలన్నారు. గవర్నర్ పర్యటన కోసం పకడ్బందీగా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. ఒక ఏఎస్పీ, ముగ్గురు డిఎస్పీలు, 8 మంది సీఐలు, 20 మంది ఎస్ఐలు, 250 మంది పోలీసులు, 50 మంది స్పెషల్ పార్టీ పోలీసులతో బందోబస్తు ఉండేలా చూడాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ విద్యుత్ అంతరాయం ఉండరాదని, నిరంతరం విద్యుత్ సరఫరా ఉండాలన్నారు. ఎలాంటి లోటుపాట్లు లేకుండా కార్యక్రమాన్ని నిర్వహించేందుకు అన్ని రకాల చర్యలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో రాజ్ భవన్ ప్రోటోకాల్ స్పెషల్ ఆఫీసర్ పరమేశ్వర్, అడిషినల్ ఎస్పీ విజయభాస్కర్ రెడ్డి, ఆర్డీవో గ్రంధి వెంకటేష్, డీపీఓ ప్రభాకర్ రావు, సమగ్ర శిక్ష ఏపిసి వరప్రసాద్, ఆర్.అండ్.బి ఎస్ఈ ఓబుల్ రెడ్డి, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, జిల్లా టూరిజం

మిగతా 2లో

## మున్సిపల్ కార్మికుల భిక్షాటన

**రాయదుర్గం టౌన్ న్యూస్ :** మున్సిపల్ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె 11వ రోజు శుక్రవారం కొనసాగింది. పట్టణంలో బిక్షాటన చేపట్టి రాష్ట్ర ప్రభుత్వానికి నిరసన వ్యక్తం చేశారు. తమ న్యాయమైన సమస్యల ను పరిష్కరించే వరకు ఈ పోరాటాన్ని ఇలాగే కొనసాగిస్తామని వారు తెలిపారు. బిక్షటన సందర్భంగా మున్సిపల్ కార్మికులకు పట్టణ ప్రజలు రూ. 1,3,125 రూపాయలను ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ సందర్భంగా పట్టణ ప్రజలకు ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ప్రదర్శన నాయకులు ధన్యవాదాలు తెలియజేశారు. ప్రజలు ఇచ్చిన ఈ ఆర్థిక సహాయాన్ని మున్సిపల్ కార్మికుల కొనసాగిస్తున్న సమ్మె ఖర్చుల నిమిత్తం ఉపయోగించు కుంటామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి బి మల్లికార్జున, ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ నాయకులు రాము, తిప్పేస్వామి, పూలకుంట వెంకటేశులు, మల్లేష్, కుమార్, బసవరాజు ,ఇంజనీరింగ్ కార్మిక సంఘం నాయకులు తిప్పేరుద్ర, నరసింహులు ,మైలారప్ప, ఓబన్న, గోపాల్, పారిశుద్ధ్య ఇంజనీరింగ్ కార్మికులు పాల్గొన్నారు.



## తాగునీటి కోసం రోడ్డెక్కిన మహిళలు

**రాయదుర్గం టౌన్ న్యూస్ :** మున్సిపల్ కమిషనర్ నిర్లక్ష్యం వహించడంతోనే పట్టణంలోని కోతి గుట్టఏరియాలో నీటి సమస్య నెలకొన్నదిని స్థానిక కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేశారు .గత 15 రోజులుగా తాగినీటి సమస్య నెలకొంది.ఈ సమస్య పరిష్కరించాలంటూ పలుమార్లు తమ దృష్టికి తెచ్చిన పట్టించుకోకుండా నిర్లక్ష్యపు ధోరణి అవలంబిస్తున్నాడనిమహిళలుఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం పట్టణంలోని అనంతపురం ప్రధాన రహదారి పై బైఠాయిం చి కమిషనర్ కు వ్యతిరేకంగా కమిషనర్ పనితీరుకు వ్యతిరేకంగా నినాదాలు చేపట్టారు. స్పందించిన ట్రాఫిక్ ఎస్ఐ ప్రసాద్ రోడ్డుపై బైఠాయించిన మహిళలకు సమాధానం చెబుతూ తమ సమస్యను కార్యాలయంలో తెలియజేయాలి రోడ్డుపై బైఠాయించడం సరి కాదన్నారు. అనంతరం పురపాలక సంఘం కార్యాలయం ముట్టడించారు. మున్సిపల్ కమిషనర్ దివాకర్ రెడ్డి తమ సమస్యను పరిష్కరించేందుకఇక్కడ నుండి కదిలేది లేదనిసిబ్బందిని కార్యాలయంలోనికి సిబ్బం దిని వెళ్లకుండా నిర్బంధించారు. మూకుమ్మడిగా కమిషనర్ కార్యాలయానికి చొరబడి కమిషనర్ దివాకర్ రెడ్డిని నిలదీశారు. తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు తగు చర్యలు చేపడతానని హామీ ఇవ్వడంతో మహిళలు తమ నిరసనను విరమించుకున్నారు.



## మున్సిపల్ కార్మికుల భిక్షాటన

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** చాలీ చాలని వేతనాలతో మున్సిపల్ కార్మికుల కుటుంబాన్ని పోషించుకోలేని పరిస్థితి తెచ్చిన రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు నిరసిస్తూ అనంతపురము నగరంలో శుక్రవారం భిక్షాటన నిర్వహించారు. రాజేష్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వాన్ని కార్మికులు కోరుతోంది గొంతెమ్మ కోర్కెలు కాజని ముఖ్యమంత్రి పాదయాత్రలో ఇచ్చిన హామీలని మాత్రమే నెరవేర్చమని అడుగుతున్నామన్నారు,మాట మార్చము-మడమ తిప్పమన్న ముఖ్యమంత్రి అధికారంలోకి రాగానే మాట మార్చారన్నారు. ప్రభుత్వం దిగిరాకపోతే ప్రజాప్రతినిధుల ఇళ్ళ ముందు చెత్త వేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి మల్లికార్జున,నగర ప్రధాన కార్యదర్శి కృష్ణుడు, ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు చిరంజీవి,నాయకులు వేణు,నాగరాజు,నాగేంద్రబాబు, శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



### రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్

## పర్యటనను విజయవంతం చేయాలి

మొదటి పేజీ తరువాయి

అధికారి నాగేశ్వర రెడ్డి, డిఆర్డిఏ మరియు హౌసింగ్ పీడీ నరసింహారెడ్డి, డీఈవో నాగరాజు, బీసీ వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ నాగరాజారావు, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ సురేంద్ర, ఎల్డిఎం సత్యరాజ్, డ్వామా పిడి వేణుగోపాల్ రెడ్డి, హార్టికల్చర్ డిడి రఘునాథ రెడ్డి, ఏపీఎంఐపి పిడి ఫిరోజ్ ఖాన్, సోషల్ వెల్ఫేర్ జెడి మధుసూదన్ రావు, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి రూప్ల నాయక్, తహసిల్దార్ లు హరికుమార్, రమాదేవి, ఉషారాణి, ఎంపీడీవో తేజోష్ణ, వివిధ శాఖల జిల్లా, మండల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి... బాధిత రైతు కుటుంబానికి పరిహారం మంజూరు

### బాధితులకు రూ.7లక్షల విలువైన పరిహారం చెక్కును అందించిన ఎమ్మెల్సీ వై శివరామిరెడ్డి

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలోని వైకాపా ప్రభుత్వం అందిస్తున్న ముఖ్యమంత్రి సహాయ నిధి సాయం ఆత్మహత్య చేసుకున్న బాధిత రైతు కుటుంబం జీవనోపాధికి తోడ్పాటున అందిస్తుందని, బాధిత కుటుంబ సభ్యులు ప్రభుత్వం మంజూరు చేసిన పరిహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని శాసనమండలి సభ్యులు వై. శివరామిరెడ్డి తెలిపారు. శుక్రవారం నియోజకవర్గ పరిధిలోని వజ్రకరూరు మండలం కొనకొండ్ల లోని తన స్వగృహంలో ఎమ్మెల్సీ వై. శివరామిరెడ్డి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన పరిహారం చెక్కును ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబానికి అందజేశారు. వజ్రకరూరు మండలం కొనుకొండ్ల గ్రామానికి చెందిన రైతు నాగప్ప వ్యవసాయంలో వరుస నష్టాలు రావడంతో గత ఏడాది (2023 ఏప్రిల్ 23)న ఆత్మహత్య చేసుకున్నారు . రైతు ఆత్మహత్య చేసుకుని మృతి చెందడంతో భార్య, కుమారుడు కుటుంబంలోని పెద్ద దిక్కును కోల్పోవడంతో వారు జీవనోపాధి కష్టంగా మారి వీధిన పడ్డారు. బాధితుల పక్షాన ఎమ్మెల్సీ వై. శివరామిరెడ్డి రైతు ఆత్మహత్యకు



ప్రభుత్వం నుంచి రావలసిన పరిహారం కోసం ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేయించారు. సమస్యను ముఖ్యమంత్రి వైఎస్ జగన్ దృష్టికి తీసుకెళ్లి, సీఎం ఓ కార్యాలయ అధికారులతో మాట్లాడి పరిహారాన్ని మంజూరు చేయాలని కోరారు. దీంతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ. 7లక్షల పరిహారం మంజూరైంది. పరిహారం కింద మంజూరైన నగదు చెక్కును ఎమ్మెల్సీ వై. శివరామిరెడ్డి బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. తమ కుటుంబాన్ని ఆదుకునేందుకు పరిహారం మంజూరు చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ కు, పరిహారం విడుదలకు తన వంతు కృషి చేసిన శాసనమండలి సభ్యులు వై. శివరామిరెడ్డికి బాధిత కుటుంబ సభ్యులు రుణపడి ఉంటామని, వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రామచంద్ర, ఇందిరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## జీతాల కోసం శ్రీరామ్ రెడ్డి తాగునీటి కార్మికుల సమ్మె

### స్పందించని అధికార యంత్రాంగం

**డి హిరేహాల్, మేజర్ న్యూస్ :** శ్రీరామ్ రెడ్డి తాగునీటి పథకంలో పనిచేస్తున్న సుమారు 300మంది రాయదుర్గం, కళ్యాణదుర్గం కార్మికులు తమకు రావలసిన 5 నెలల జీతాలు, 9 నెలల పిఎఫ్ బకాయి, ఈఎస్ఐ పునః ప్రారంభం చేయాలని మరియు పాత బకాయి 3100 రూపాయలు ఇవ్వాలని, జనవరి ఒకటో తేదీ నుండి పంపులను బంద్ చేసుకొని సమ్మె బాట పట్టారు. దీంతో సుమారుగా 850 గ్రామాలకు నీటి సరఫరా ఆగిపోయింది. దీంతో తాగునీటి కార్మికుల సమ్మె శుక్రవారం ఐదో రోజుకు చేరుకుంది. గ్రామాలలో ప్రజలు నీటి కోసం పంట పొలాలలో ఉన్నటువంటి బోరు బావుల నుండి నీటిని తీసుకురావాల్సిన పరిస్థితి ఏర్పడింది. నీరు లేక ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు. కానీ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు ఉలుకు పలుకు లేకుండా ఉండటం గమనార్హం అని, కొంతమంది కార్మికులకు జీతాలు వేసి, కొంతమంది రాయదుర్గం, కళ్యాణ్ దుర్గం కార్మికులకు జీతాలు



వేయకుండా పక్షపాతం చూపడం పట్ల కార్మికులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు కార్మికులకు రావాల్సిన బకాయి పడ్డ జీతాలు పిఎఫ్ వెంటనే చెల్లించి ప్రజలకు తాగునీరు అందేలా చర్యలు చేపట్టాలని, ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడు తూ ఐదు నెలలుగా జీతాలు లేక విధులకు వేడుటకు పెట్రోలు లేక, కుటుంబంలో ఆడవారు పైనే ఆధారపడి జీవించాల్సిన పరిస్థితి తాగునీటి కార్మికులకు ఏర్పడిందని అందువల్ల గత్యంతరం లేక సమ్మె బాట పట్టవలసి వచ్చిందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తాగునీటి కార్మికుల జిల్లా సెక్రెటరీ రాము, ఆర్గనైజర్ అశోక్, మండల అధ్యక్ష, కార్యదర్శులు సంజప్ప, అంజి, లోకేష్, నాగేష్, రాజశేఖర్, మంజు, లక్ష్మీనారాయణ మరియు తాగునీటి కార్మికులు పాల్గొన్నారు.

## దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించి ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు పరిష్కరించాలి

### : జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

**అనంతపురం, మేజర్ న్యూస్ :** ఓటరుగా నమోదు కోసం, ఓటు తొలగించుటకు మరియు ఓటరు జాబితాలో మార్పులకు 09.12.2023 తరువాత అందిన దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించి భారత ఎన్నికల కమీషన్ సూచనల మేరకు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి ఆదేశించారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్ నుంచి ఎంట్రీస్ మరియు డెమోగ్రాఫికల్ సిమిలర్ ఎంట్రీస్ తొలగించు ప్రక్రియ మరియు 10.12.2023 తేదీ నుండి అందిన దరఖాస్తులు మరియు అభ్యంతరాలు పరిష్కరించు ప్రక్రియపై ఓటరు రిజిస్ట్రేషన్ అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఓటరు రిజిస్ట్రేషన్ అధికారులకు పలు ఆదేశాలు, సూచనలు జారీ చేశారు. ఫోటో సిమిలర్ ఎంట్రీస్ మరియు డెమోగ్రాఫికల్ సిమిలర్ ఎంట్రీస్ ద్వారా ఒకటి కంటె ఎక్కువ చోట్ల ఓటరుగా నమోదైన వివరాలు పరిశీలించి ఎన్నికల కమీషన్ సూచనల మేరకు పరిష్కరించాలన్నారు. ఓటరు రిజిస్ట్రేషన్ అధికారులు వారి నియోజకవర్గము యొక్క డిస్ట్రిబ్యూషన్



కేంద్రాన్ని గుర్తించి వివరాలు పంపించా లని ఆదేశించారు. ప్రతి మంగళవారం ఓటరు రిజిస్ట్రేషన్ అధికారులు వారి నియోజకవర్గము మండల కేంద్రములో రిజిస్ట్రేషన్ రాజకీయ పక్షాలతో సమావేశా లు నిర్వహించి, ఆ వారములో నమోదైన, తొలగించబడిన మరియు మార్పులు చేసినటువంటి వివరాలు తగిన రశీదు పొంది అందించాలన్నారు. ఓటరు రిజిస్ట్రేషన్ అధికారులు వారి పరిధిలోని పోలింగ్ కేంద్రాలను స్వయంగా పరిశీలిం చి వాటిలో ఎన్నికలు నిర్వహించేందుకు అవసరమైన మౌలిక సదుపాయాలు ఉన్నాయా లేదా అనేది పరిశీలించి నివేదిక సమర్పించాలన్నారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలపై ప్రతి పోలింగ్ కేంద్రాల లొకేషన్లో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల సెల్ సూపరింటెండెంట్ భాస్కర్, డిప్యూటీ తహసిల్దార్ కనకరాజు, ఓటరు రిజిస్ట్రేషన్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## బలిజ సంఘం నూతన జిల్లా అధ్యక్షుడిని సన్మానించిన పెండ్యాల శ్రీలత

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** రాయలసీమ బలిజ మహాసంఘం నూతన అధ్యక్షులుగా నియమి తులైన తొండపునాటి శంకరయ్యని శుక్రవారం ఆయన స్వగృహంలో జనసేన రాయలసీమ రీజినల్ ఉమెన్ కోఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత పుష్పగు చ్చాలు అందజేసి కలిశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శంకరయ్య ఆయురారోగ్యాలతో జీవించి మరిన్ని ఉన్నత పదవులు అలంకరించి నమ్ముకున్న బలిజ ప్రజల కోసం మరీ విస్తృతంగా సేవలందించి వారికి అండగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వీర మహిళలు, జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కళాజాతతో అవగాహన

## జిల్లా పోలీసుశాఖ, ఆర్డీటీల సంయుక్త కృషితో ప్రజల్లో కళాజాత ద్వారా అవగాహన కార్యక్రమాలు



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్** :జిల్లాలో పోలీసుశాఖ, ఆర్డీటి ( రూరల్ డెవలప్మెంట్ ట్రస్టు) ల సంయుక్త కృషితో ప్రజల్లో కళాజాత ద్వారా అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ మరియు ఆర్డీటీ మహిళా సాధికారత విభాగం డైరెక్టర్ శ్రీమతి విశాల ఫెర్రర్ గార్ల సంకల్పంతో జిల్లా వ్యాప్తంగా ప్రజల్లో చెడు వ్యసనాల పట్ల మరియు సామాజిక అంశాలపై ప్రజల్లో అవగాహన తీసుకురావాలని ఈ కార్యక్రమాలు చేపట్టారు. సమాజంలో ప్రజలు ఎదుర్కొంటున్న చెడు అంశాలు, వ్యసనాలపై అవగాహన కల్పిస్తున్నారు. మైనార్టీ తీరని బాలబాలికలకు బాల్య వివాహాలు చేసి వారి బతుకులను దుర్భరం చేయొద్దని.... రోడ్డు ప్రమాదాలు– వాటి పర్యవసనాలు, మత్తు పదార్థాల జోలికెళితే జీవితాలు ఎలా నాశనమవుతాయో ప్రజలకు అర్థమయ్యే రీతిలో నాటిక ద్వారా అవగాహన చేస్తున్నారు. అంతేకాకుండా విద్య మరియు సాధికారతపై చైతన్య పరిచారు. స్థానిక ఎన్టీఆర్ కాలనీలో నిన్న రాత్రి మరియు ఇతర ప్రాంతాలలో ఈరోజు జరిగిన కార్యక్రమాలలో డీసీఆర్బీ సి.ఐ విశ్వనాథ చౌదరి, ఆర్డీటీ బుక్కరాయసముద్రం ఆర్డీ లక్ష్మణరావు, ఏటిఎల్ వనిత, తదితరులు పాల్గొన్నారు.

## పశువులకు గాలికుంటు టీకాలు వేయించాలి



**శెట్టూరు, మేజర్ న్యూస్** : శెట్టూరు మండలం పశువులకు గాలికుంటు వ్యాధి సోకకుండా టీకాలు వేయించాలని డాక్టర్ సుమంత్ సూచించారు. మండల పరిధిలోని కరిడిపల్లి గ్రామంలో శుక్రవారం 226 పాడిపశువులకు గాలికుంటు టీకాలు వేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చే, ఏప్రిల్, ఆగస్టు, సెప్టెంబర్ నెలలో ఈ వ్యాధి ప్రభావం ఎక్కువగా ఉంటుందన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకొని పశుపోషకులు పశువులకి టీకాలు వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ సిబ్బంది ఎర్రిస్వామి, సాయి కూమార్ పాల్గొన్నారు.

### వజ్రకరూర్ మండలం కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ గా శ్రీకాంత్ వర్మ నియామకం



**ఉరవకొండ, మేజర్ న్యూస్** : ఉరవకొండ నియోజకవర్గం వజ్రకరూర్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ గా పందికుంట గ్రామానికి చెందిన శ్రీకాంత్ వర్మను జిల్లా కాంగ్రెస్ కమిటీ నియమించింది. శుక్రవారం అనంతపురంలోని జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయంలో శుక్రవారం పార్టీ జిల్లా అధ్యక్షులు బండ్లపల్లి ప్రతాపరెడ్డి చేతుల మీదుగా శ్రీకాంత్ వర్మ నియామక పత్రాన్ని అందుకున్నారు. మండలంలో గ్రామ స్థాయి నుంచి పార్టీ శ్రేణులను సమన్వయం చేసుకొని కాంగ్రెస్ పార్టీ బలోపేతమే లక్ష్యంగా తన వంతు బాధ్యతలు నిర్వర్తిస్తానని శ్రీకాంత్ వర్మ అన్నారు. తన పట్ల నమ్మకం ఉంచి పార్టీ మండల కన్వీనర్ బాధ్యతలు అప్పగించినందుకు అఖిల భారత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, మాజీ పార్టీ అధ్యక్షురాలు సోనియా గాంధీ, ప్రియాంక గాంధీ, బావి భారత ప్రధాని రాహుల్ గాంధీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముస్లిం మైనార్టీ చైర్మన్ దాదా గాంధీ, ఉరవకొండ నియోజకవర్గం బాధ్యులు రామానాయుడు, డిసిసి కార్యదర్శి ఇంద్రావతి ఓబులేసు, డిసిసి మాజీ కార్యదర్శి అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు.

# కరిగానపల్లిలో జగనన్న సురక్ష

**కుందుర్పి, మేజర్ న్యూస్** : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్న సురక్ష పథకాన్ని రెండో విడత మొదటి రోజు శుక్రవారం నాడు పల్లి గ్రామంలో ప్రారంభించారు.




రాష్ట్రవ్యాప్తంగా పేద ప్రజలకు అన్ని రకాల వైద్య సేవలు ఉచితంగా అందించాలన్న జగన్మోహన్ రెడ్డి లక్ష్యంలో భాగంగా గ్రామ గ్రామాన జగనన్న సురక్ష పథక కార్యక్రమాన్ని ప్రారంభించారు. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రాధాస్వామి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న ఈ పథకాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం ప్రభుత్వం అందించే చికిత్సల వివరాలను సంబంధిత వైద్యశాఖ అధికారులు ప్రజలకు వివరించారు. జనరల్ ఫిజీషియన్లు, కంటికి సంబంధించిన ప్రత్యేక నిపుణులు మహిళల సంబంధించిన ప్రత్యేక డాక్టరు కూడా వచ్చి పరీక్షలు చేయడమైనది. గ్రామీణ ప్రాంతాల్లో ఉండే మహిళలు, వృద్ధులు, దివ్యాంగులు మొదలగు వారికి ఈ యొక్క ప్రత్యేక క్యాంపు నిర్వహించడం వల్ల చాలా ఉపయోగం కలిగిందని ప్రజలు తెలిపారు. ఈ ప్రత్యేక కార్యక్రమంలో బిపి షుగరు, కంటిపరీక్షలు మొదలగు పరీక్షలు చేసి ప్రజలకు మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో 420 మంది వైద్య పరీక్షలు చేయించడం అయినది. కార్యక్రమంలో జిల్లా పరిషత్ సభ్యులు రాధాస్వామి, ఎంపీడీవో జీ లక్ష్మీనరసింహ, వైస్ సర్పంచి నాగేంద్ర, డాక్టర్లు రోషన్, ప్రసన్న భారతి ఎం జమీల, సోమేశ్ కుమార్, సిహెచ్ఓ ముంతాజ్ బేగం ఎం పి హెచ్, ధరమ్ సింగ్ పంచాయతీ కార్యదర్శి రాజేష్, సచివాలయ సిబ్బంది విమల, చందన, మహేంద్ర, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బాలల హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత



**శెట్టూరు, మేజర్ న్యూస్** : శెట్టూరు మండలం చిన్నంపల్లి గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆర్డిటి మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో "బాలల హక్కుల పరిరక్షణ అందరి భాధ్యత" అనే కార్యక్రమం టీం లీడర్ ఆదినారాయణ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో ముందుగా చిన్నారులకు లఘుచిత్రాల ద్వారా ప్రస్తుత సమాజంలో ఎదురైయ్యే సమస్యల్ని ఎలా ఎదుర్కోవాలి (బాల్య వివాహాలు, లైంగిక వేధింపులు, మంచి మరియు చెడు స్పర్శల) అనే విషయాలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాధికారి శ్రీధర్, ఐసిడిఎస్ సూపర్వైజర్ రాధ హజరయ్యారు. మండల విద్యాధికారి శ్రీధర్ మాట్లాడుతూ చిన్న వయసులో వివాహాలు చేయడం వల్ల అమ్మాయిలు మానశిక, శారీరక ఒత్తిడికి గురి కావడం మరియు ప్రసవ సమయంలో తల్లి బిడ్డ ప్రాణాలు కోల్పోతారని తెలుపుతూ ఆడ పిల్లలకు 18 సంవత్సరాలు మగ పిల్లలకు 21 సంవత్సరాలు నిండిన తరువాతే వివాహ ప్రయత్నాలు చేయడం ఉత్తమము అని తెలియజేశారు అలా కాకుండా బాల్య వివాహం చేయాలని చూస్తే బాల్య వివాహ నిరోధక చట్టం 2006 ప్రకారం బాల్య వివాహం చేసుకున్న, నిర్వహించిన, సహకరించిన మరియు హాజరైన ప్రతి ఒక్కరూ శిక్షార్హులు ఇందుకు గాను రెండు సంవత్సరాలు జైలు శిక్ష లేదా లక్ష రూపాయలు జరిమానా లేదా రెండు విధింప బడుతాయి అని తెలియజేస్తూ ఎక్కడైనా బాల్య వివాహాలు చేయాలని ప్రయత్నిస్తుంటే వెంటనే టోల్ ఫ్రీ నంబర్లు 1098, 100 మరియు 112 లకు సమాచారం అందిస్తే తగిన చర్యలు తీసుకుంటారని తెలియజేస్తూ ప్రభుత్వము మరియు స్వచ్ఛంద సంస్థలు సమిష్టిగా పని చేసినపుడే బాల్య వివాహ వ్యవస్థను రూపు మాపవచ్చునని వారు తెలిపారు. ఆర్డిటి టీం లీడర్ ఆదినారాయణ మాట్లాడుతూ సమాజంలో బాలల పట్ల వివక్షత తీవ్రరూపం దాల్చిందని బాల్య వివాహాలు,బాలలపై లైంగిక వేధింపులు ఎక్కువ అవుతున్నాయని బాలలను మరియు వారికున్న హక్కులను ( జీవించే హక్కు, రక్షణ పొందే హక్కు, అభివృద్ధి చెందే హక్కు మరియు భాగస్వామ్యపు హక్కు ) కాపాడవలసిన భాధ్యత ప్రతి ఒక్కరి పైనా ఉందని తెలియజేశారు అందులో బాగాగంగా ఆర్ డి టి సంస్థ కర్ణాటక సరిహద్దు మండలాల్లో ప్రభుత్వ శాఖల సమన్వయంతో బాలల హక్కుల పరిరక్షణ కోసం ముందస్తు చర్యగా గ్రామ స్థాయిలో మరియు పాఠశాల, కళాశాలల్లో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని అందులో ముఖ్యంగా బాల్యవివాహాలు, లైంగిక వేధింపులు, మంచి స్పర్శ మరియు చెడు స్పర్శ వలన కలిగే అనర్థాలను లఘు చిత్రాల ద్వారా తల్లిదండ్రులకు మరియు చిన్నారులకు అర్థమైయ్యే విదంగా అవగాహన కల్పిస్తున్నామని కాబట్టి అమ్మాయిలు తల్లిదండ్రులకు నమ్మకాన్ని ఇస్తూ చదువు మీద దృష్టి పెట్టి బాగా చదువుకోవాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్స్ రాధ, సచివాలయ సిబ్బంది శ్రీలత, వైద్య సిబ్బంది చిట్టెమ్మ, ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ నాయక్, ఉపాధ్యాయులు రామచంద్ర రెడ్డి, నాగార్జున, నాగేశ్వరి, వెంకటేశులు మరియు చిన్నారులు పాల్గొన్నారు.



## 'జగనన్న ఆరోగ్య సురక్ష' కార్యక్రమంను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోండి

**గుంతకల్లు రూరల్, మేజర్ న్యూస్** : రెండవ విడత జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా గుంతకల్లు మండల పరిధిలోని నల్గొండ నాగసముద్రం గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీపీ మాధవి, జడ్పిటిసి కదిరప్ప, ఎంపీడీవో యు ఆర్ డి జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ రవిశంకర్, కన్వీనర్ డాక్టర్ సాయి ప్రశాంత్, ప్రత్యేక నిపుణులైన డాక్టర్ జయవర్ధన్ రెడ్డి, డాక్టర్ వంశీకృష్ణ మరియు ఆప్తామాలజిస్ట్ ఇంతియాజ్ డాక్టర్ నవీన్ ఆధ్వర్యంలో వివిధ రకాల అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి వైద్య పరీక్షలు నిర్వహించారు .గ్రామాల్లో ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది, ఏఎన్ఎం, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.



# అప్పులు కట్టినా...

## అప్పులు ఉన్నాయంటూ రుణాలు ఇవ్వకుండా తిప్పడంతో మహిళల ఆగ్రహం

### సీసీ నిలదీత

**బెలుగుప్ప, మేజర్ న్యూస్** : బ్యాంకులో అప్పులు కట్టినా, ఇంకా అప్పులున్నాయంటూ తిప్పుకుంటున్నారని సంఘాల సభ్యులు అధికారులను నిలదీశారు. శుక్రవారం సీసీ సిద్దప్పను ప్రశ్నించగా ఈ విషయం పై ఏపియం అంజనేయులు వివరణ అడగాలనుకుంటే అందుబాటులోకి రాలేదని అందుబాటులోకి రానందున టిడిపి నాయకుల ఎమ్మెల్యే పయ్యావుల కేశవ కు తెలపగా సంఘ సభ్యులకుఋణం మంజూరు చేయించాలని పీడీ నరసింహారెడ్డి ఆదేశించడంతో సమస్య పరిష్కరమైంది. టిడిపి నాయకులు మల్లికార్జున, పెద్దతిప్పయ్యలు సమస్యపై చొరవ చూపడంతో మహిళలు అనందం వ్యక్తం చెశారు.

# వచ్చే ఎన్నికల్లో ఖచ్చితంగా పోటీ చేస్తాం

మొదటి పేజీ తరువాయి

ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని, చంద్రబాబు, కాలువ శ్రీనివాసులు, టిడిపి నాయకులు విమర్శించినప్పుడు తాను దీటుగా ఎదుర్కొన్నానని, ఏనాడు మెట్టు గోవిందరెడ్డి ఒక్క మాట కూడా అనని వ్యక్తి అని గుర్తు చేశారు. ఆయన ఏ రోజు కూడా ప్రజలలో లేని వ్యక్తిఅని సర్వే పేరుతో నేడు తెరమీదికి తేవడం ఏమిటో అర్థం కాని పరిస్థితి అని ఆయన తెలియజేశారు. పార్టీ స్థాపించినప్పటి నుంచి నేటి వరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన జెండా కానీ కండువా కానీ కొనుగోలు చేయని వ్యక్తి మెట్టు గోవిందరెడ్డి అనే వాస్తవాన్ని తెలుసుకోవాలని ఆయన తెలియజేశారు. చంద్రబాబు టిడిపి కాల్వ శ్రీనివాసులు ప్రభుత్వంపై జగన్మోహన్ రెడ్డిని విమర్శించినప్పుడు కనీసం ఖండించని మెట్టు గోవిందరెడ్డి నేడు అభ్యర్థిగా ఎలా సర్వేలో నిలుస్తాడని ఆయన ప్రశ్నించారు. పార్టీ కోసం వైయస్సార్ కుటుంబం కోసం అనునిత్యం కృషి చేసిన వ్యక్తిని తన కుటుంబమని తెలిపారు. రానున్న ఎన్నికల్లో ఏ పార్టీ తమకు సీటు కేటాయించిన కళ్యాణదుర్గం రాయదుర్గం నుంచి తప్పకుండా పోటీ చేసి తీరుతామని ధీమా వ్యక్తం చేశారు.



ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి ప్రజాసంక్షేమానికి పాటుపడిన తమ కుటుంబానికి ప్రజల మద్దతు ఎప్పటికీ ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. కళ్యాణదుర్గం రాయదుర్గం రెండు నియోజకవర్గాల్లోనూ గెలిచి తమ ప్రజాభిమానాన్ని చాటుకుంటామని ఆయన స్పష్టం చేశారు. నియోజకవర్గాల్లో గెలుపు సాధించిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం అందించే ప్రతి పథకాన్ని రాయదుర్గం కళ్యాణదుర్గం నియోజకవర్గాల్లో ఉన్న ప్రతి లబ్ధిదారునికి చేరేలా తాను కృషి చేస్తానని తెలియజేశారు. కనీసం తనకు మాట్లాడేందుకు అవకాశం కూడా కల్పించకపోవడం దారుణం అంటూ అసహనం వ్యక్తం చేశారు. గెలుపోటములు దైవాధీనమని ప్రజల అభిమానమే తమ ప్రధాన ఎజెండా అని రాయదుర్గం కళ్యాణదుర్గం నియోజకవర్గం పరిధిలో తమకు పూర్తి ప్రజా మద్దతు లభిస్తుందని ఆయన తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం అందించే ప్రతి పథకాన్ని రాయదుర్గం నియోజకవర్గం కళ్యాణదుర్గం నియోజకవర్గం వర్గానికి చేరేలా తాను నిలబడి పోరాడుతానని ఆయన తెలియజేశారు.

## కనకదుర్గమ్మను దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే ఆర్. జితేంద్ర గౌడ్



**అనంతపురం, మేజర్ న్యూస్ :** గుంతకల్లు నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు ఆర్ జితేందర్ గౌడ్ శుక్రవారం విజయవాడ కనకదుర్గమ్మను దర్శించుకున్నారు. మాజీ ఎమ్మెల్యే గుంతకల్లు నియోజకవర్గం లో ప్రజలు కూడా ఎల్లప్పుడూ చల్లగా ఉండాలని మొక్కుకున్నారు వీటితోపాటు 2024లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితే రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితే రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి జరుగుతుంది అందుకోసమే 2024లో ముఖ్యమంత్రి చంద్రబాబు అయితే మరణాన్ని వచ్చి నీ మొక్కు తీర్చుకుంటానని మొక్కుకున్నారు. ఈ కార్యక్రమంలో గుత్తి మాజీ ఎంపీపీ వీరభద్రయ్య, జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షులు కేశవ గిడ్డయ్య, 25వ వార్డు ఇంచార్జ్ నందీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి వస్తే చేనేత పింఛన్ ఎత్తేస్తారా - కార్మికుల గోడు

**అలాంటిది ఉండదు... గతంలో చంద్రబాబు నాయుడు నెలనెలా ఇచ్చే రూ.2వేలను ప్రస్తుతం మీకు ఒకటేసారి ఇస్తున్నారు**

**ఎందుకు ఎత్తేస్తాం... కార్మికులకు మరో భరోసా ఉంటుంది - అస్మిత్ రెడ్డి**



**యాడికి, మేజర్ న్యూస్ :** యాడికి మండల కేంద్రంలోని శుక్రవారం తాడిపత్రి టిడిపి ఇన్చార్జ్ అస్మిత్ రెడ్డి పలు కాలనీలో ప్రజల సమస్యపై తిరిగారు. ప్రతి ఇంటికి వెళ్లి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. రాఘవేంద్ర కాలనీలో పది రోజులకు ఒకమారు నీరు వస్తున్నాయని అస్మిత రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం ఈసారి చంద్రబాబునాయుడు గెలిపిస్తే పలు అభివృద్ధి పనులే కాకుండా రోడ్లు త్రాగునీటి సమస్య లేకుండా చూస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు ఇదంతా ఇలా ఉండగా రాఘవేంద్ర కాలనీలో ఒక చేనేత కార్మికుడు టిడిపి ప్రభుత్వం వస్తే ప్రస్తుతం జగన్ ఇస్తున్న 24 వేల రూపాయలు మీరు ఎత్తేస్తారా అని అందరూ అంటున్నారు మరి ఎలా ఓటు వేయాలి అని అస్మిత్ రెడ్డికి ప్రశ్నించారు. ఇందుకు కార్మికుడికి సమాధానం ఇస్తూ ఎందుకు అలా మీరు ఆలోచన చేస్తున్నారు. గతంలో చంద్రబాబు నాయుడు చేనేత కార్మికులకు ప్రతి నెల 2000 ఇచ్చారు ఇప్పుడు ప్రస్తుతం వైఎస్ఆర్సిపి ఒకటేసారి ఇస్తున్నారు. ఇందులో మార్పు ఎక్కడుంది అంటూ వారికి సమాధానం ఇచ్చారు, మీరు అలాంటి అపోకు పోకుండా టిడిపిని గెలిపించాలని చేనేత కార్మికులు కోరారు. ఈ కార్యక్రమంలో నంబర్ వన్ కాంట్రాక్టర్ చవ్వా గోపాల్ రెడ్డి, ఎస్ మండల కన్వీనర్ రుద్రం నాయుడు, ఈసీ సెల్ కన్వీనర్ గండికోట లక్ష్మణ్, ఏపీ ఫైబర్ నెట్వర్క్ ఇంచార్జ్ అలవకుండా చందు వడ్డెర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దేరంగుల నాగ శేఖర్, మధురాజు, శేఖర్ నాయుడు, విజన్, స్కూల్ కరస్పాండెడు విశ్వనాథ్, చిట్టిబాబు, సునీల్, తదితర టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం

**కొనకొండ్లలో జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత వైద్య శిబిరం**

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** గ్రామస్థాయి నుంచి నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించాలన్న గొప్ప లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి



జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని తీసుకొచ్చారని స్థానిక సర్పంచ్ ఇందిరమ్మ, వజ్రకరూరు ఎంపీడీవో విజయ లలిత అన్నారు. శుక్రవారం నియోజకవర్గ పరిధిలోని వజ్రకరూరు మండలం కొనకొండ్ల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత కార్యక్రమాన్ని సర్పంచ్ ఇందిరమ్మ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఇంటింటి సర్వేలో భాగంగా అనారోగ్య బాధితులను గుర్తించి వారికి స్థానికంగా గ్రామస్థాయిలోనే వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి, ప్రత్యేక వైద్య నిపుణుల చేత పరీక్షలు నిర్వహించి అవసరం అయిన మందులు ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని బాధితులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇందులో భాగంగా దీర్ఘకాలిక వ్యాధులకు, గర్భవతులకు, వృద్ధులకు, చిన్నారులకు వైద్య నిపుణుల పరీక్షలు నిర్వహించారు. రోగులకు వైద్యులు సూచించిన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. అదేవిధంగా దృష్టిలోపం ఉన్నవారికి ఆప్తాలమిక్ వైద్యులు పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎన్. సర్దార్ వలి, డాక్టర్ వై. పవన్ కుమార్, డాక్టర్ ప్రతిమ, డాక్టర్ ఉమా బాయ్, ఆరోగ్య విస్తరణాధికారి గురు ప్రసాద్, సూపర్వైజర్లు సుశీల, నాగ శంకర్, ఆశా కార్యకర్తలు, ఎంపీటీసీ సభ్యులు మునెయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రజల కోసం ఎల్లప్పుడూ పనిచేసే నాయకుడు జగన్ రెడ్డి

**– ఎమ్మెల్యే వైవిఆర్**



**అనంతపురం, మేజర్ న్యూస్ :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపకుడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నిరంతరం ప్రజల కోసం పని చేస్తూ ఇచ్చిన హామీలు ఏమాత్రం మాట తప్పకుండా 2019 ఎన్నికల్లో హామీల్లో భాగంగా 3000 రూపాయలు పింఛన్ చేస్తానని చెప్పిన ఏకైక నాయకుడు జగన్మోహన్ రెడ్డి అందులో భాగంగానే గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యులు పామిడి పట్టణంలో పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం పింఛన్ పెంపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శాసనసభ్యులు ఎమ్మెల్యే వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ నిరంతరం ప్రజల కోసం పనిచేస్తూ ఉన్నటువంటి ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గతంలో చాలామంది ముఖ్యమంత్రులు వచ్చారు, వెళ్లారు. కానీ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి మాత్రం ఎన్నికల్లో హామీలు ఏమాత్రం మాట తప్పకుండా 90% పనులన్నీ పూర్తి చేసి మరల ఎన్నికలకు సిద్ధమయ్యాడు మన నియోజకవర్గంలో కూడా ఏ పని అడిగిన ఎప్పుడు కాదనక మీ నియోజకవర్గ అభివృద్ధి చేసుకో ఎప్పటికైనా ప్రజలు నిన్ను ఆశీర్వదిస్తారని ఎన్నో సందర్భాల్లో చెప్పాడు చేసి చూపించాడు ఎందుకంటే గతంలో కనీవిని ఎరుగని రీతిలో ఎవరు ఊహించకుండా ఉండే పామిడిని ఇప్పుడు పామిడి పట్టణంలో నెహ్రూ కాలనీ గుప్తా కాలనీ ఇలా చెప్పుకుంటూ పోతే అనేక కాలనీలో సీసీ రోడ్లు వేయించామని, అన్నిటికంటే ముఖ్యంగా జి కొట్టాల గ్రామానికి ఊరు ఆ గ్రామం పుట్టినప్పటినుంచి రోడ్డు లేనందున మన ప్రభుత్వం వచ్చిన తర్వాత రోడ్లు వేయించాము ప్రతిపక్షం అధికారపక్షం లేకుండా కేవలం అర్హులుగా ఉంటే చాలు సంక్షేమ పథకాలు అందరికీ అందేలా జగన్ రెడ్డి అవినీతికి తావు లేకుండా ఏకంగా వారి అకౌంట్ లోకి డబ్బులు పడేటట్లు చేయడమే కాక ఈరోజు ఇంతమంది పింఛన్ తీసుకుంటు న్నారు అంటే అవ్వ తాతలు బయటికి వెళ్లకుండా ఇంటికి పెద్ద కొడుకుల ఇంటి దగ్గరికి పెన్షన్ అందిస్తానని చెప్పి వాలంటీర్లను ఆదివారం సెలవు ఉన్న ఒకటవ తారీకు కచ్చితంగా పింఛన్ ఇస్తున్నటువంటి ఘనుడు జగన్మోహన్ రెడ్డి జనవరి నెల నుంచి పెంచిన పంపు కార్యక్రమాన్ని ఎనిమిదో తారీకు వరకు మీటింగ్లు పెట్టి వారికి ఏమైనా సమస్యలను తెల్చుకొని పింఛన్ ఇవ్వాలని ఉద్దేశంతోనే పింఛన్లు పండగానే పెట్టాము అందుకోసమే ఈసారి రెండు రోజులు మూడు రోజులు లేట్ అయింది అంతేకానీ దీన్ని కొంతమంది ప్రతిపక్ష నాయకులు లేనిపోటు ఆరోపణలు చేస్తున్నారు. ఎందుకంటే అధికార పార్టీపై ప్రజలు చూపుతున్న అభిమానాన్ని ఓర్చుకోలేక ప్రతిపక్ష నాయకులు బురద జల్లటం వారి విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. మీరు ఎంత మంది ఎన్ని పార్టీలు కలిసి వచ్చిన జగన్ రెడ్డి మాత్రం సింగల్ గా ఎన్నికలకు వెళ్ళటం ఖాయం 2024లో కూడా జగన్మోహన్ రెడ్డి మీకు న్యాయం జరిగింటే.నాకు ఓటు వివన్ని లేకపోతె లేదని ధైర్యంగా చెప్పగలిగే మా నాయకుడు ఆధ్వర్యంలో పనిచేస్తున్నామంటే మేము కూడా జగన్ రెడ్డి అడుగుజాడల్లో నడుచుకుంటున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకుడు జానకిరామిరెడ్డి, ప్రజా నాయకు డు కత్రిమల చెన్నకేశవరెడ్డి, ఎంపీపీ మురళీమోహన్ రెడ్డి, పట్టణ కన్వీనర్ జోజోడే కుమార్, మధుసూదన్ రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు ఆవులు నాగేశ్వర్రెడ్డి, సర్పంచులు నారాయణస్వామి, చంద్రశేఖర్ రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, నరసింహ, దామోదర్ రెడ్డి, మైనార్టీ నాయకులు ఆసిఫ్, ఎద్దులపల్లి దిలీప్ రెడ్డి, చుక్కల సూరి, వెంకటరామిరెడ్డి, అధికారులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అనంత వెంకటరెడ్డి జీవితం.. స్ఫూర్తిదాయకం

**- నేటి తరానికి ఆయన ఆదర్శప్రాయులు**

**-అనంత వెంకటరెడ్డి ఆశయాలు కొనసాగిస్తాం**

**- 24వ వర్ధంతిలో ప్రజాప్రతినిధులు, నాయకులు**

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :**

అనంతపురం జిల్లా రాజకీయ చరిత్రలో సుదీర్ఘ కాలం ప్రజాప్రతినిధిగా పని చేసిన అనంత వెంకటరెడ్డి జీవితం స్ఫూర్తిదాయకమని పలువురు ప్రజాప్రతినిధులు అన్నారు. నేటి తరానికి ఆయన ఆదర్శప్రాయులని కొనియాడారు. కరువుకు నిలయంగా ఉన్న అనంతపురం జిల్లాలో రైతాంగ సమస్యల పరిష్కారానికి అనంత వెంకటరెడ్డి చేసిన కృషి మరువలేనిదని చెప్పారు. శుక్రవారం అనంత వెంకటరెడ్డి 24వ వర్ధంతి సందర్భంగా ప్రజాప్రతినిధులు, వైసీపీ నేతలు, అనంత అభిమానులు ఘనంగా నివాళి అర్పించారు. ముందుగా అనంతపురం సర్వజనాస్పత్రి ఎదుట ఉన్న అనంత వెంకటరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. జోహార్.. అనంత వెంకటరెడ్డి అంటూ నినాదాలు చేశారు. ఆ తర్వాత బుక్కరాయసముద్రం మండలం రోటరీపురం వద్ద ఉన్న ఘాట్‌కు వెళ్లి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ మన జిల్లా కరువు బారి నుంచి బయట పడేందుకు ప్రధాన కారణం హంద్రీనీవా అని, దీనికి అనంత వెంకటరెడ్డి పేరు పెట్టారంటే ఆయన చేసిన సేవలు ఎలాంటివో అర్థం చేసుకోవాలన్నారు. అనంత వెంకటరెడ్డి సేవలను గుర్తించి దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి హంద్రీనీవాకు పేరు పెట్టారని తెలిపారు. జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ మాట్లాడుతూ అనంత వెంకటరెడ్డి మన మధ్య లేకపోయినా అందరి మదిలో ఉన్నారని తెలిపారు. రజక కార్పొరేషన్ చైర్మన్ మీసాల రంగన్న మాట్లాడుతూ అనంత వెంకటరెడ్డి ఎంతో నిరాడంబరంగా ఉండేవారని అన్నారు. టీటీడీ బోర్డు సభ్యుడు అశ్వర్థనాయక్ మాట్లాడుతూ జిల్లా అభివృద్ధి విషయంలోనే కాకుండా రైల్వే అభివృద్ధిలో కూడా అనంత వెంకటరెడ్డి ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారన్నారు. ఐడీసీ మాజీ చైర్మన్ నల్లపురెడ్డి మాట్లాడుతూ అనంత వెంకటరెడ్డి అనంత ఆణిముత్యమని కొనియాడారు. బెస్త కార్పొరేషన్ డైరెక్టర్ కేవీ రమణ మాట్లాడుతూ జిల్లాలో అనంత వెంకటరెడ్డి విలక్షణ రాజకీయ నాయకుడని కొనియాడారు. డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య మాట్లాడుతూ అనంత వెంకటరెడ్డి విద్యార్థి దశ నుంచే నిర్మాణాత్మకమైన ఆలోచనలతో ముందుకు సాగారని తెలిపారు. డిప్యూటీ మేయర్ కోగటం విజయభాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ ఫ్యాక్షన్ బాగా ఉన్న రోజుల్లో కూడా శాంతియుత రాజకీయాలకు సంకేతంగా అనంత వెంకటరెడ్డి నిలిచారని అన్నారు.



### నాన్నను ఆదర్శంగా తీసుకుని రాజకీయాల్లోకి..!

తన తండ్రి అనంత వెంకటరెడ్డిని ఆదర్శంగా తీసుకుని రాజకీయాల్లోకి వచ్చినట్లు ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో సామాన్య కార్యకర్త స్థాయి నుంచి ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీగా అనంత వెంకటరెడ్డి పని చేశారని అన్నారు. ఎంపీగా ఉన్న సమయంలో ఇక్కడి కరువు పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రాజస్థాన్‌లోని జైసల్మేర్‌కు వెళ్లి అధ్యయనం చేశారన్నారు. ఆ తర్వాత అప్పటి ప్రధాని పీవీ నరసింహారావు దృష్టికి తీసుకెళ్లి డీడీపీ పథకాన్ని అనంతపురం జిల్లాకు తీసుకొచ్చారని చెప్పారు. ఆ తర్వాత పనికి ఆహార పథకం, ఉపాధి హామీ పథకాలు రావడానికి ఈ ప్రాజెక్ట్ ప్రధాన కారణమని తెలిపారు. ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో అనంతపురం నియోజకవర్గంలో ఎలక్ట్రిఫికేషన్ చేసిన ఘనత అనంత వెంకటరెడ్డికే దక్కుతుందని చెప్పారు.

### అనంత వెంకటరెడ్డికి ఘన నివాళి

అనంతపురంలోని సర్వజనాస్పత్రి వద్ద, రోటరీపురంలోని ఘాట్ వద్ద అనంత వెంకటరెడ్డికి కుటుంబ సభ్యులు, ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అనంత అభిమానులు ఘన నివాళి అర్పించారు. అంతకుముందు సర్వజనాస్పత్రిలో వైసీపీ బీసీ సెల్ రీజనల్ ఇన్‌చార్జ్ రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ చేశారు. వర్ధంతి కార్యక్రమాల్లో కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే అనంత వెంకట రామిరెడ్డి, అనంత సుబ్బారెడ్డి, అనంత చంద్రారెడ్డి, రిటైర్డ్ ప్రొఫెసర్ విద్యాసాగర్ రెడ్డి, మాలతి, సువర్ణ, కుటుంబ సభ్యులు, బంధువులతో పాటు అనంతపురం ఎంపీ రంగయ్య, హిందూపురం ఎంపీ గోరంట్ల మాధవ్, ఎమ్మెల్సీ మంగమ్మ, తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి, గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి, ఉన్నత విద్యామండలి చైర్మన్ హేమచంద్రారెడ్డి, వైసీపీ నగర అధ్యక్షుడు చింతా సోమశేఖరరెడ్డి, వైసీపీ జిల్లా అధ్యక్షుడు పైలా నర్సింహయ్య, మేయర్ మహమ్మద్ వసీం, ఏడీసీసీ బ్యాంక్ చైర్మన్ లిఖిత, మాజీ చైర్మన్ పామిడి వీరాంజనేయులు, మార్కెట్ యార్డు చైర్మన్ ఫయాజ్, వైస్ చైర్మన్ ఓబిరెడ్డి, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ గౌస్‌బేగ్, వక్ఫ్‌బోర్డు అనంతపురం జిల్లా చైర్మన్ కాగజ్‌ఘర్ రిజ్వాన్, జెడ్పీ వైస్ చైర్మన్ వేదాంతం నాగరత్నమ్మ, తాడిపత్రి మార్కెట్ యార్డు చైర్మన్ హరినాథ్‌రెడ్డి, కళ్యాణదుర్గం మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ రఘునాథ్‌రెడ్డి, కార్పొరేటర్లు మహిళా విభాగం నగర అధ్యక్షురాలు కృష్ణవేణి, జిల్లా ప్రధాన కార్యదర్శి కొండ్రెడ్డి ప్రకాష్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి గోగుల రాధాకృష్ణ, గోపాల్ మోహన్, యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి మారుతినాయుడు, వైసీపీ నేతలు తోపుదుర్తి భాస్కర్‌రెడ్డి, వెన్నపూస రవీంద్రారెడ్డి, భూమిరెడ్డి మహానందరెడ్డి, నార్పల సత్యనారాయణరెడ్డి, జయరాం నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు రుద్రంపేట పంచాయతీలో నూతన పింఛన్ల పంపిణీ

**– ముఖ్యఅతిథిగా హాజరుకానున్న ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి**

**– గ్రామ సర్పంచ్ సుగాలి పద్మావతి ఆదినారాయణ నాయక్**

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : అనంత రూరల్ మండలం రుద్రంపేట గ్రామపంచాయతీలో నేడు నూతన పింఛన్ల పంపిణీ, పెన్షన్ కానుక కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని పంచాయతీ సర్పంచ్ సుగాలి పద్మావతి ఆదినారాయణ నాయక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పంపిణీ కార్యక్రమానికి అనంత అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకట్రామిరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమానికి పంచాయతీలోని సీనియర్ నాయకులు, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, సచివాలయ కన్వీనర్లు, గృహసారదులు, నాయకులు, కార్యకర్తలు, సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు, పాల్గొని విజయవంతం చేయాలని సర్పంచ్ కోరారు.

## చంద్రబాబు సమక్షంలో టిడిపిలో చేరిన ఎండి.నాగభూషణం



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : టిడిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో మంగళగిరిలోని రాష్ట్ర కార్యాలయంలో ఆర్ ఈ ఎఫ్ రాయలసీమ అధ్యక్షులు, కురుబ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు, జేఎన్టీయూ మాజీ సూపర్డెంట్ ఎండి నాగభూషణం అనంతపురం మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి ఆధ్వర్యంలో బుధవారం చేరారు. ఎండి నాగభూషణంతో పాటు కురుబ యువజన సంఘం నాయకులు, కే హెచ్ ఫౌండేషన్ కన్వీనర్లు కో కన్వీనర్లు, శివశంకర్ కో కన్వీనర్ రమేష్, బండి ప్రవీణ్ , రాజు , లోకేష్, మంజు, మధు కృష్ణమూర్తి పలువురు ముఖ్య నేతలు చేరారు. ఎండి నాగభూషణం బాబ్జీ మాట్లాడుతూ తనకి ఈ రెడ్డి రాజ్యములో పని చేయలేను చంద్ర బాబు నాయుడు దేవుడు ఉద్యోగులకి ఏ నాడూ ఇబ్బంది పెట్టలేదని అని చెప్పి నందుకు ఈ ప్రభుత్వం నాకీ ఇచ్చిన బహుమానము సస్పెండ్ అన్నారు.ఈ ప్రభుత్వంలో బిసి అధికారులు, ఎమ్మెల్యే లు, ఎంపీ లు చేతకాని వాళ్ళు అని నాకీ జరగదు అని భావించి తెలుగు దేశము పార్టీల చేరినట్లు తెలిపారు. టిడిపి పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. జిల్లాలో వైసిపి అభ్యర్థుల ఓటమే లక్ష్యంగా పనిచేస్తూ వచ్చే ఎన్నికల్లో సీఎం చంద్రబాబు నాయుడు గెలుపు కోసం పనిచేస్తామని తెలిపారు.

## జిల్లా ప్రజలకు అనంత వెంకట రెడ్డి సేవలు చిరస్మరణీయం



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : అనంత జిల్లా ప్రజలకు అనంత వెంకట రెడ్డి సేవలు చిరస్మరణీయమని రుద్రం పేట గ్రామ సర్పంచ్ సుగాలి పద్మావతి ఆదినారాయణ నాయక్ పేర్కొన్నారు. శుక్రవారం అనంత వెంకట రెడ్డి వర్ధంతి సందర్భంగా నగరంలో ఉన్న అనంత వెంకట రెడ్డి విగ్రహానికి వైకాపా నాయకులతో కలిసి సర్పంచ్ సుగాలి పద్మావతి ఆదినారాయణ నాయక్ పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలోని రైతులు పడుతున్న బాధలు, కరువు పారదోలడానికి సంకల్పంతో ముందుకు సాగిన వైఎస్ఆర్ కు స్ఫూర్తిగా నిలిచారన్నారు. జిల్లాకు సాగు త్రాగునీరు తో పాటు కృష్ణాజలాలు తీసుకురావడంలో ఆయన కృషి ఎంతో ఉందన్నారు. ఆయన సేవలకు గుర్తుగానే డాక్టర్ వైయస్సార్ రాష్ట్ర ముఖ్యమంత్రి అవ్వగానే హంద్రీ నివాకు అనంత వెంకట రెడ్డి హంద్రీనివా సుజల స్రవంతి పథకంగా పేరు పెట్టడం జరిగిందన్నారు. జిల్లా ప్రజలందరికీ అందుబాటులో ఉండి వారి సమస్యలు పరిష్కారానికి ఎంతో కృషి చేశారన్నారు. క ఆయన స్ఫూర్తితో ముందుకు సాగుతామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మహబూబ్ బి సాధిక్,వార్డు సభ్యులు, వైకాపా నాయకులు సుధాకర్, నాగరాజు,అక్కులప్ప, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ



తనకల్లు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని కొక్కంటి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న 64 మం ది విద్యార్థులకు ఆర్డిటి సంస్థ సౌజన్యంతో శుక్రవారం విద్యార్థు లకు సైకిళ్లు పంపిణీ కార్యక్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా ఆర్డిటి ఎడ్యుకేషనల్ డైరెక్టర్ మోహన్ మురళి హాజరై మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న వారు గ్రామీణ ప్రాంత బాల, బాలికలకు స్కూలుకు రావడానికి నడచి వెళ్లి రావటం, ఆటోలలో వెళ్ళటం, ఇతరుల సహాయంతో ద్విచక్ర వాహనాల లో వెళ్లి ఇబ్బందులు పడకూ డదని, ముఖ్యంగా స్కూలు రావడానికి రవాణా సౌకర్యం లేకుండా స్కూలు మానేసే విద్యార్థులకు, సరైన సమయానికి స్కూల్ కు వెళ్ళటానికి సైకిల్ ఎంతో ఉపయో గపడతాయన్న ఉద్దేశ ముతో ఆర్డీటీ సంస్థ ఈ సైకిల్ పంపిణీ కార్య క్రమం నిర్వహిం చిం దన్నారు. అనంతరం కొక్కంటి హైస్కూల్ ఉపాధ్యా యులు ఆర్డిటి ఎడ్యు కేషన్ డైరెక్టర్ మోహన్ మురళి దుశ్శాలువతో పూలమాలతో సత్క రించారు. ఈ కార్యక్ర మంలో రీజినల్ డైరెక్టర్ శాంతమ్మ, ఏరియా టీం లీడర్ సుకన్య, రాంప్రతాప్ రెడ్డి, తిప్పయ్య, సివో కుసీదా బేగం, ఉపాధ్యాయులు, విద్యా ర్థులు పాల్గొన్నారు.

# బాలల సమస్యలు లేకుండా జిల్లాను తీర్చిదిద్దాలి

**– బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు రాజేంద్రప్రసాద్**



**పుట్టపర్తి మేజర్ న్యూస్:** బాలల సర్వతో ముఖాభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు రాజేంద్రప్రసాద్ పిలుపునిచ్చారు. శుక్రవారం పుట్టపర్తి ఎంపీడీవో కార్యాలయంలో ఐసిడిఎస్ శాఖ ఆధ్వర్యంలో బాలల హక్కుల పరిరక్షణ సమితి పై ఏర్పాటుచేసిన జిల్లాస్థాయి కమిటీ సమావేశంలో కమిషన్ సభ్యులు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఉమ్మడి జిల్లా సిడబ్ల్యూసి చైర్మన్ రామలక్ష్మి, సభ్యురాలు కామేశ్వరి లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కమిషన్ సభ్యులు రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వం 18 సంవత్సరాల లోపు చిన్నారులకు, విద్యార్థులకు విద్యా,వైద్య సదుపాయాలతో పాటు అధిక నిధులు మంజూరు చేసి ప్రభుత్వ పథకాల ద్వారా సహాయ సహకారాలు అందిస్తున్నట్లు తెలిపారు. అర్హులకు అమ్మ ఒడి, జగనన్న వసతి దీవెన, జగనన్న విద్యా దీవెన, ఫీజు రీయింబర్స్మెంట్, ఇంగ్లీష్ మీడియంతో పాటు ప్రభుత్వ పాఠశాలలో గతంలో ఎన్నడూ లేని విధంగా కార్పొరేట్ స్థాయిలో విద్యా సంస్కరణలతో బోధన అందిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో బాలల హక్కుల పరిరక్షణకు సంబంధించి కమిషన్ ద్వారా పటిష్ట చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. జిల్లా కలెక్టర్ తో పాటు ప్రభుత్వ యంత్రాంగం బాలల హక్కుల పరిరక్షణకు సంపూర్ణ సహాయ సహకారాలు అందించాలన్నారు. వసతి గృహాల్లో ఉన్న అధికారులు, సిబ్బంది బాలలతో స్నేహపూర్వక వాతావరణంతో మెలగాలని, విద్యా ఆరోగ్యం వ్యక్తిగత భద్రత పట్ల అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సత్యసాయి జిల్లాలో బాలల హక్కుల పరిరక్షణ సమితి ఏర్పాటైన నేపథ్యంలో తొలిసారి ఈ సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. 2006 చట్టం ప్రకారం బాల్య వివాహాల నిరోధక చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. 14 సంవత్సరాల వయస్సు గల బాల కార్మికులను గుర్తించి చట్టపరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అంతకుముందు సిడబ్ల్యూసి చైర్మన్ రామలక్ష్మి, సభ్యురాలు కామేశ్వరి, ఐసిడిఎస్ పిడి లక్ష్మి కుమారి, సంక్షేమ శాఖ అధికారులు బాలల హక్కుల పరిరక్షణ పై సమావేశంలో అవగాహన కల్పించారు.

# ఇంటి ముంగిటకే సంక్షేమం.. పథకాలకు అర్హతే ప్రామాణికం

**– ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి**



ముదిగుబ్బ,మేజర్ న్యూస్ : గతంలో ప్రభుత్వం అం దించే సంక్షేమ పథకా లు నాయకులు ఎంపిక చేసిన వారికి అందే వని, అర్హత ఉన్నా వాటిని అందుకోలేక ఎదురుచూసే పరిస్థితి కాగా మన ప్రభు త్వంలో అర్హత ప్రామా ణికంగా ఇటువంటి సిఫారసులు లేకుండా సంక్షేమ పథకాలు అందిస్తున్నామని ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ఎనుములవారిపల్లి, నాగారె డ్డిపల్లి, మొలకవేమల, మలక వేమల క్రాసు తదితర గ్రామాలలో ఇంటింటి ప్రచారంలో ధర్మవరం శాసనస భ్యులు కేతిరెడ్డి వెంక ట్రామిరెడ్డి పాల్గొన్నా రు. వృద్ధాప్యం, అంగవైకల్యం, దీర్ఘకాల వ్యాధి పీడితులు, అనాధలకు సరియైన ఆర్థిక భరోసా, పోషణ లేక ఇతరులపై ఆధా రపడి దుర్భార జీవనం సాగించే పరిస్థితి ఉండేదని అటువం టివారు సమాజంలో ఎవరిపైనా ఆధారప డకుండా గౌరవప్రదంగా వారి అవసరాలు తీరేలా ఎటువంటి సిఫారసులు లేకుండా అర్హతను గుర్తించి సామాజిక పింఛన్లు అందిస్తున్నామన్నారు. గతంలో 2000 రూపా యలు ఉన్న పింఛన్ ను 3000 రూపాయలకు, డయాలసిస్ వ్యాధిగ్రస్తులకు 10 వేల రూపాయలకి, పక్షవాతం వంటి వ్యాధి భారీన పడిన వారికి 5000 రూపాయలు, అందిస్తున్నామన్నారు. మంచానికే పరిమితమై న వారికి, చికిత్స నిమిత్తం దూర ప్రాంతాలలో ఉన్న వారికి వాలంటీర్ల ద్వారా వారు ఉన్న చోటనే అందివ్వడం జరుగుతోంది అన్నా రు. మహిళా సాధికా రత కోసం మధ్య వయ సు కల మహిళలకు 18,500 రూపాయల చొప్పున నాలుగు సంవత్సరాలు ఆర్థిక సాయం అందించడం జరిగిందని తద్వారా వారు స్వయం ఉపాధి పొందుతున్నారన్నారు. చేతివృత్తుల వారికి ఆటో డ్రైవర్లకు పార్టీకి సాయం ప్రభుత్వం అందిస్తోందన్నారు. తద్వారా వారి జీవన ప్రమాణాలు గణనీ యంగా పెరిగాయని తెలిపారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రజలకు సేవలంది స్తున్న వైకాపా ప్రభు త్వానికి రానున్న రోజు లలో అండగా నిలవా లని కోరారు. ఈ కార్య క్రమంలో జడ్పిటిసి తిరుమల సేవే నాయ క్, మండల కన్వీనర్ సివి నారాయణరెడ్డి, ఇందుకూరు నారాయణరెడ్డి, మొలక వేముల సర్పంచ్ వెంకటరమణ, సానే వారిపల్లి సర్పంచ్ శ్రీదేవి శ్రీనాథ్ గౌడ్, గ్రామ సచివాలయాల కార్యదర్శులు భాస్కర్, రంజిత్ రెడ్డి, మండల కో ఆప్షన్ నెంబర్ చిన్న బాలముని, ముది గుబ్బ సొసైటీ మాజీ అధ్యక్షులు ప్రభా కర్ రెడ్డి, సానే సుబ్బారెడ్డి, భాస్కర్ రెడ్డి, కోటేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కనుల పండువగా పింఛన్లు పంపిణీ

గాండ్లపెంట, మేజర్ న్యూస్: మండలంలోని ఎంపీడీఓ కార్యాల యం లో శుక్రవారం పెంచిన వైయస్సార్ పింఛన్ కానుకను ఎమ్మెల్యే డాక్టర్ పి వి సిద్దా రెడ్డి లబ్ధిదా రులకు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడు తూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అందజేస్తున్న పెంచిన పింఛన్ల పంపి ణీ కార్యక్రమాన్ని కను ల పండువగా జరుపుకుంటున్నామన్నారు. అవ్వ,తాతల, వికలాంగుల,వితంతువులు ఇవాళ ఎంతో ఆనందంతో జగన్మో హన్ రెడ్డికి జేజేలు పలుకుతున్నారన్నారు. వైయస్సార్ పింఛన్ కానుకను ఇకపై రూ. 3000 రూపాయలు అందజేసి, ఇచ్చిన మాట నిలబెట్టుకు న్నా మన్నారు. రోజుల తరబడి ఆఫీసుల చుట్టూ తిరిగే పరిస్థితి నుండి విముక్తి కలిగించి, ఇంటి వద్దకే ఒకటవ తేదీన లబ్ధిదారునికి అందజే స్తున్నామన్నారు. ఈ విధమైన పాలనను జగనన్న మనకు అందజేస్తున్నారని, వారికి ప్రజలందరి తరపున ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తాతం జగన్మోహన్, మండల కన్వీనర్ గజ్జల రవీంద్రా రెడ్డి, జిల్లా జడ్పీ కోఆప్షన్ సభ్యులు ఫయాజ్ అలీ, స్థానిక సర్పంచ్ రహమతుల్లా, మండల ఆర్బికే చైర్మన్ వైవి శంకర్ నాయుడు, సొసైటీ అధ్యక్షులు ఎస్పీ హైదర్ వలీ, సర్పంచులు భూక్య రవీంద్ర నాయక్, నాగ భూషణ్ రెడ్డి, ఆంజ నేయులు, డాక్టర్ ఖాజావలి, వైద్య సిబ్బంది, ప్రతాప్ రెడ్డి, మాజీ ప్రజా ప్రతిని ధులు, సోషియల్ మీడియా సోదరులు, పోలింగ్ బూత్ మేనే జర్లు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, అధికారులు, వైఎస్ఆర్ సీపీ నాయ కులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## పరిటాల శ్రీరామ్ ప్రజా చైతన్య యాత్రకు టిడిపి మండల కన్వీనర్లు సంఘీభావం

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** ధర్మవరం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ చేపట్టిన ప్రజా చైతన్య యాత్ర శుక్రవారం ధర్మవరం పట్టణంలోని శాంతినగర్ లో సాగింది.ఈ యాత్రకు రాప్తాడు నియోజకవర్గంలోని టిడిపి మండల కన్వీనర్లు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్లు జింకా సూర్య నారాయణ,పంపు కొండప్ప, యాతం పోతులయ్య, ముట్టాల శ్రీనివాసులు, సుధాకర్ ,ముత్యాల రెడ్డి పాల్గొన్నారు.



# ధర్మవరాన్ని సమస్యల నిలయంగా మార్చేసిన వైసిపి

**-కాలనీలోఎక్కడ చూసిన ప్రజల కష్టాలు కనిపిస్తున్నాయి**
**-శ్రీరామ్ టిడిపి జెండా ఎగురవేస్తాడు**
**-పాదయాత్రలో పరిటాల సునీత**

**ధర్మవరం మేజర్ న్యూస్ :** ధర్మవరం పట్టణాన్ని ప్రస్తుతం ఉన్న ఎమ్మెల్యే సమస్యలకు నిలయంగా మార్చేశారని టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా చైతన్య పాదయాత్రలో భాగంగా రెండవ రోజు శ్రీరామ్ పలు కాలనీల్లో విస్తృతంగా పర్యటించారు. ఉదయం శాంతినగర్ లోని గ్యాస్ గోడౌన్ వద్ద నుంచి పాదయాత్ర ప్రారంభమైంది. ఆ తర్వాత 1వ వార్డు శాంతినగర్ నుంచి, చంద్రబాబు నగర్, శారదా నగర్, శివా నగర్, తిక్కస్వామి నగర్, సిపిఐ కొట్టాల, కేశవా నగర్ 8వ వార్డు వరకు అలాగే 17వ వార్డు సంజయ్ నగర్ వరకు పాదయాత్ర సాగింది. మొత్తం 9వార్డులలో పాదయాత్రను పూర్తి చేశారు. ఈ సందర్భంగా చాలా కాలనీల్లో ప్రజలు మగ్గాల వలన తమకు ఏ మాత్రం గిట్టుబాటు కావడం లేదని, అలాగే నిరుద్యోగ సమస్య, డ్రైనేజీ, రోడ్ల సమస్యల గురించి శ్రీరామ్ దృష్టికి తీసుకువచ్చారు. ప్రతిచోట శ్రీరామ్ సమస్యలను ఓపికగా విన్నారు. ఈ ఐదేళ్ల కాలంలో ఎంతోమందికి రేషన్ కార్డులు తొలగించారని శ్రీరామ్ వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు కొందరు మైనార్టీ నేతలు శ్రీరామ్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. అలాగే మున్సిపల్ కార్మికుల సమ్మె నేపథ్యంలో వారిని కలిసి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల సమ్మె కారణంగా పట్టణంలో ఏ కాలనీ చూసిన చెత్త మయంగా మారిందన్నారు. ధర్మవరంలో పరిటాల శ్రీరామ్ టిడిపి జెండా



ఎగరవేస్తారని పాదయాత్రలో పాల్గొన్న పరిటాల సునీత పేర్కొన్నారు.

**- టిడిపిలోకి యువత చేరిక**

శ్రీరామ్ పాదయాత్రలో భాగంగా 5వ వార్డుకు వచ్చిన సమయంలో వైసీపీలో కీలకంగా పని చేస్తున్న 30 మంది యువకులు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఐదవ వార్డుకు శ్రీరామ్ రాగానే ఆ యువకులంతా పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికారు. అనంతరం వారందరికీ శ్రీరామ్ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. తెలుగుదేశం పార్టీతోనే యువత భవిష్యత్తు బాగుంటుందన్న ఉద్దేశంతోనే తాము పార్టీలోకి చేరినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ కమతం కాటమయ్య, పని కుమార్, పురుషోత్తం గౌడ్, మేకల రామాంజనేయులు, రాళ్లపల్లి షరీఫ్, బిల్లే శీన, బొట్టు కిష్ట, కత్తుల బాబ్జి, వరదరాజులు, శ్రీనివాసరాజు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి ఉషశ్రీ పర్యటనను విజయవంతం చేద్దాం

**గోరంట్ల, మేజర్ న్యూస్ :** రాష్ట్ర శిశుసంక్షేమ శాక మంత్రి ఉషశ్రీ చరణ్ పెనుకొండ పర్యటనను విజయవంతం చేద్దామని వైకాపా నాయకులు గంపల వెంకటరమణారెడ్డి తెలిపారు. ఇటీవల పెనుకొండ నియోజకవర్గ వైకాపా ఇంచార్జ్‌గా మంత్రి ఉషశ్రీ చరణ్‌ను అధిష్టానం ప్రకటించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె పెనుకొండకు విచ్చేస్తుండటంతో ఈ పర్యటనను విజయవంతం చేయాలని గంపల వెంకటరమణారెడ్డి గ్రామాలలో విస్తృతంగా పర్యటించి కార్యకర్తలతో



సమావేశమయ్యారు. అధిష్టానం ఆదేశాల మేరకు ఉషశ్రీ విజయానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని, అలాగే మరోసారి జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్య మంత్రిని చేయడానికి ప్రతి నాయకుడు, కార్యకర్త పాటుపడాలని కోరారు. పెద్ద సంఖ్యలో కార్య కర్తలు పాల్గోని కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని ఆయన సూచించారు. ఈ కార్య క్రమంలో సింగల్ విండో అధ్యక్షుడు నంజిరెడ్డి, గౌనివారిపల్లి సర్పంచ్ ప్రభావతి ఆదెప్ప, జయరామిరెడ్డి, సుధాకర్‌రెడ్డి, లక్ష్మినరసు, తిరుపాల్‌తో పాటు ఇతరులు పాల్గోన్నారు.

## పెన్షన్ పెంపు పట్ల

# వార్డులలో సంబరాలు

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం అవ్వా తాతలకు పెన్షన్ పెంపు కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని పలు వార్డులలో కౌన్సిలర్ల ఆధ్వర్యంలో సంబరాలను లబ్ధిదారుల నడుమ ఘనంగా నిర్వహించుకున్నారు. ఇందులో భాగంగా పట్టణములోని 29వ వార్డు కౌన్సిలర్ కోటిరెడ్డి సుజాత, వైఎస్ఆర్సిపి పట్టణ అధ్యక్షులు కోటిరెడ్డి బాల్రెడ్డి ల ఆధ్వర్యంలో అవ్వ తాతలకు రూ.3,000 పెంచిన పింఛన్లు వారి చేతుల మీదుగా పంపిణీ చేశారు. అదేవిధంగా 37వ వార్డు కౌన్సిలర్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చంద్రమూరి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో కూడా సంబరాలు జరుపుకున్నారు. వీరి చేతుల మీదుగా లబ్ధిదారులకు పెన్షన్ను పంపిణీ చేశారు. తదుపరి 39 వ వార్డు కౌన్సిలర్ కడప రంగస్వామి ఆధ్వర్యంలో పెన్షన్ పెంపు కార్యక్రమాలు ఘనంగా నిర్వహించుకుని, వారి చేతుల మీదుగా లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేశారు. అనంతరం కోటిరెడ్డి సుజాత, కోటిరెడ్డి బాల్రెడ్డి, చందమూరి నారాయణరెడ్డి మాట్లాడుతూ నాటి



ప్రభుత్వ హయాంలో వాలంటరీల వ్యవస్థ ద్వారా పెన్షన్లు పంపిణీ జరుగుతోందని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని మరొకసారి ముఖ్యమంత్రిని చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ఇప్పటికే నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపిన ఘనత వారికే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ సంబరాలను విజయవంతం చేశారు.

# ఉమ్మడి జిల్లా స్థాయి బాస్కెట్‌బాల్ లీగ్ పోటీలు

**- ఆత్మీయ ట్రస్ట్ చైర్మన్ సెట్టిపి జయ చంద్రారెడ్డి**

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్:** పట్టణములోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో అండర్-12 సాయిలు బాస్కెట్బాల్ పోటీలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆత్మీయ ట్రస్ట్ చైర్మన్ సెట్టిపి జయ చంద్రారెడ్డి, బాస్కెట్బాల్ అసోసియేషన్ కార్యదర్శి వాయల్పాడు హి దాయత్తుల్లా హాజరై ప్రారంభించారు. అనంతరం జయ, హిదాయతుల్ల మాట్లాడుతూ విద్యార్థులకు చదువు క్రీడలు రెండు కళ్ళు లాంటివని, చదువుతోపాటు క్రీడల్లో కూడా విశేషంగా రాణించి మానసిక శారీరిక స్థాయిని పెంచుకోవాలని తెలిపారు. బాస్కెట్బాల్ క్రీడాకారులను గుర్తించి, ప్రోత్సహించాలనే లక్ష్యంతో ఈ పోటీలు ఆర్డిటి ఈగల్ క్లబ్ సహకారంతో నిర్వహించడం మాకు ఎంతో సంతోషాన్ని ఇస్తోందని తెలిపారు. ఈ పోటీలలో ధర్మవరం బాల బాలికల జట్లతోపాటు



అనంతపురంకి చెందిన ఎస్ఎస్బీఎన్ పాఠశాల బాల బాలికల జట్టు, ఇండోర్ స్టేడియం, బుక్కరాయసముద్రం జట్టు పాల్గొన్నాయి అని తెలిపారు. అనంతరం బాలికల విభాగంలో ధర్మవరం బాలికల జట్టు బాలుర విభాగంలో ధర్మవరంజట్టు నిలిచారని తెలిపారు. రొటేషన్ పద్ధతిలో ఈ లీగ్ పోటీలు తిరిగి అనంతపురం ఇండోర్ స్టేడియంలో నిర్వహిస్తామని తెలిపారు. కోచ్లు సంజయ్, నరేంద్ర పాల్గొన్నారు.

# భవిష్యత్తుకు గ్యారెంటీకి విశేష స్పందన..

**-ఎల్ నారాయణ చౌదరీ, కుంటిమద్ది రంగయ్య**
**-గరిమెక్కలపల్లిలో భవిష్యత్తుకు గ్యారెంటీ.**



**రామగిరి మేజర్ న్యూస్:** నారా చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తోందని టిడిపి సీనియర్ నాయకులు ఎల్ నారాయణ చౌదరి, హిందూపురం పార్లమెంటరీ బీసీ సెల్ అధ్యక్షుడు కుంటిమద్ది రంగయ్య పేర్కొన్నారు . మాజీ మంత్రి పరిటాల సునీత ఆదేశాల మేరకు గురువారం రామగిరి మండలంలోని ఎంసిపల్లి పంచాయతీలోని గరి మేకల పల్లి లో శుక్రవారం భవిష్యత్తు కు గ్యారెంటీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి భవిష్యత్తుకు గ్యారెంటీ కరపత్రాలను ప్రజలకు పంచుతూ మేనిఫెస్టోలోని పథకాలను గూర్చి వివరించారు. అలాగే స్థానికంగా ఉన్నటువంటి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే సమస్యలను పరిష్కరిస్తామని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సుధాకర్ ,మాజీ ఎంపీపీ పరందామ యాదవ్, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి మారుతి ప్రసాద్, ఎంసిపల్లి మాజీ సర్పంచ్ ముత్యాలు, తెలుగుదేశం పార్టీ శ్రేణులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి



**బత్తలపల్లి మేజర్ న్యూస్ :** బత్తలపల్లి లోని తాడపత్రి రోడ్డుకు ఉన్న పెట్రోల్ బంకు సమీపంలో అనుమానాస్పదస్థితిలో దాసరి ఆనంద్(41) మృతి చెందాడు. శుక్రవారం బత్తలపల్లి ఎస్సై శ్రీనివాసులు కథనం మేరకు.. తాడుమర్రికి చెందిన దాసరి ఆనంద్ బులోరా వాహన డ్రైవర్ గా పనిచేస్తున్నాడు. గురువారం బులోరా వాహనం టమోటాలు బాడుగకు వెళుతున్నానని భార్య ఓబులమ్మకు సమాచారం ఇచ్చారు. అయితే శుక్రవారం ఉదయం బత్తలపల్లిలో పడి ఉండగా స్థానికులు చూసి వెంటనే సమాచారమివ్వడంతో సంఘటన స్థలాన్ని పరిశీలించి పోస్టుమార్టం కొరకు ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతులు భార్య ఓబులమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు. కుమారుడు కుమార్తె ఉన్నట్లు వివరించారు.

# ప్రారంభమైన రెండవ విడత 'జగనన్న ఆరోగ్య సురక్ష'



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని ప్రాథమిక ప్రభుత్వ పాఠశాలలో రెండవ విడత జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంను శుక్రవారం మేజర్ పంచాయతీ సర్పంచ్ గంగాదేవి నరసింహామూర్తి, మాజీ సర్పంచ్ రమాకాంత్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి రమేష్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కార్పొరేట్ వైద్యాన్ని ప్రజలకు చేర్చాలని సదుద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి మొదటి దశ అద్భుతంగా విజయం సాధించడంతో రెండవ దశ కార్యక్రమాన్ని ప్రారంభించారని పేర్కొన్నారు. పలువురు ప్రజలు జగనన్న ఆరోగ్య సురక్షను సద్వినియోగం చేసుకున్నారు. ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఈవోఆర్డి నాగరాజు రావ్, ఎంఈఓ ఆంజనేయ నాయక్, వైస్ ఏంపిపి వెంకటనారాయణరెడ్డి, ఈశ్వర్ రెడ్డి, హెచ్ఎం బాషా, జగదీష్ రెడ్డి, ఎంపిటిసి పూజారీ ఈశ్వరయ్య, నరసింహమూర్తి తదితరులు పాల్గోన్నారు.

# యుటిఎఫ్ మోడల్ పేపర్స్ పంపిణీ



**రొద్దం, మేజర్ న్యూస్ :** యుటిఎఫ్ ఆధ్వర్యంలో రూపొందించిన ఎస్ఎస్సి మోడల్ పేపర్స్‌ను రొద్దం జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ నందు హెచ్ఎం శ్రీరాములు చేతుల మీదుగా విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగినది. చొలేమర్రి హైస్కూల్లో చదువుతున్న దాదాపు 30 మంది విద్యార్థులకు మాజీ సర్పంచ్ అప్పిరెడ్డి సహకారంతో ప్రతి ఒక్క విద్యార్థికి యుటిఎఫ్ మోడల్ పేపర్స్ ని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా సీనియర్ నాయకులు నారాయణస్వామి, యుటిఎఫ్ నాయకులు సత్యమయ్య, శేషాద్రి, ముత్యాలప్ప, సాయినాథ్ రెడ్డి, మరియు వెంకటేశులు, షమిమ్, రోహిణి, వెంకట రమణ, మమత మొదలైన ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హెచ్ఎం శ్రీరాములు, యుటిఎఫ్ చేస్తున్నటువంటి కార్యక్రమాల పట్ల హర్షం ప్రకటించారు.

# క్రికెట్ టోర్నీ ప్రారంభం



తనకల్లు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని సింగిరి వాండ్ల పల్లి లో ప్రజా హాస్పిటల్ అధినేత చెరుకూరు మధు ఆధ్వర్యంలో శుక్రవారం జగనన్న క్రికెట్ టోర్నీని ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లా డుతూ గ్రామీణ ప్రాంతాల క్రీడా స్ఫూర్తిని నింపాలన ఉద్దేశంతో ఇలాంటి క్రికెట్ టోర్నీలు ఎంతో ఉపయోగ పడతాయన్నారు. ఈ టోర్నీలో ఫైనల్ విజేతలకు విన్నర్స్ కి రూ. 20000 రన్నర్స్ కు 10000 బహుమ తులు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తాళం సర్పంచ్ శ్రీనివా సులు, దొరసాని ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ ఆదినా రాయణ, ఆర్గనైజర్లు లక్ష్మీనారాయణ శ్రీనివాసులు రాజు పాల్గొన్నారు.

## బిజెపి మండల అధ్యక్షులకు సన్మానం



కదిరి టౌన్, మేజర్ న్యూస్ : పట్టణ బిజెపి కార్యాల యంలో కదిరి నియోజకవర్గం లోని నూత నంగా ఎన్నికైన బీజేపి మండల అధ్యక్షులు కి శాలువాలు కప్పి, పూలమాల లు వేసి సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అనంతరం రాబోవు ఎన్నికల గురించి నూతన మండల అధ్య క్షులు కి అవగాహన కల్పించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్య వర్గ సభ్యులు తలుపుల గంగాధర్, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి వెంకటేశ్ , జిల్లా ప్రధాన కార్యదర్శి సుదర్శన్, జిల్లా ఉపా ధ్యక్షులు డీ ఎల్ ఆంజ నేయులు, ఓబిసి మోర్చా జిల్లా అధ్య క్షులు చంటి జిల్లా కార్యదర్శులు మేకల నాగార్జున, విడగొట్టు అశోక్ అసెంబ్లీ కన్వీనర్ వేణుగోపాల్ రెడ్డి , గిరిజమ్మ కిసాన్ మోర్చ ,కేశవరెడ్డి, శ్రీనివాసులు, పట్టణ అధ్యక్షుడు రమేష్ బాబు, ఆదినారాయ ణ, ఖద్దర్ వెంకటర మణ కృష్ణవేణి , రమణమ్మ, ఇంతియాజ్, సమీపుల్ల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెద్దన్నవారిపల్లిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం



తలుపుల, మేజర్ న్యూస్ : మండలం లోని పెద్దన్నవారిపల్లి ఎంపీపీ స్కూల్ నందు శుక్రవారం మండల వైద్యాధికారి డాక్టర్ ఎస్ డి అఫ్తాఫ్ ఆధ్వ ర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష –2 విడత కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కదిరి ఏరియా ఆసుపత్రి నుంచి ముగ్గురు స్పెష లిస్ట్ డాక్టర్లు, కంటి వైద్య నిపుణులు, మండల వైద్యాధికా రులు పాల్గొన్నారు. ఈ క్యాంపు నందు ఏడు రకాల రక్త పరీక్షలు, ఈసీజీ పరీక్షలు, 105 రకాల మందులు పంపి ణీ చేయడం జరిగింది. ఎంపిడివో కిరణ్ మోహన్ రావ్, తహసీల్దార్ శ్రీధర్, ఎంఈఓ వెంకటరాముడు, సర్పంచులు పాల్గొన్నారు. ఈ వైద్య శిబిరానికి చికిత్స కొరకు 339 మందికి వైద్యసేవలు అందిం చడం జరిగింది.ఇందులో ఆరోగ్యశ్రీ కింద ముగ్గురికి, వైస్సా ర్ కంటి వెలుగు కింద, కంటి అద్దాలకు 67 మందిని ఎంపిక చేయడం జరిగింది. కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప స్వామి పడిపూజ



రొళ్ల, మేజర్ న్యూస్ : మండలం లోని బిజీ హళ్లి గ్రామం లో అయ్యప్ప స్వామి భక్తి మండలి వారిచే వినాయక స్వామి సుబ్రహ్మణ్యస్వామి మణికంఠ స్వామి వారి పడి పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బిజిహళ్లి, రొళ్ల అయ్యప్ప మాలదారులు పాల్గొని భక్తి శ్రద్దలతో పడులు కట్టి ప్రత్యేక అలంకరణ తో పూజలు భజన కార్యక్రమం నిర్వహించారు. ఉత్సవంలో పాల్గొన్న భక్తులకు శక్తి తో పాటు ప్రసాదం అందించారు.

## మట్కా బీటర్ అరెస్టు..

### – రూ7520 నగదు సెల్ ఫోన్ స్వాధీనం

**మడకశిర మేజర్ న్యూస్ :** గుట్టుగా పోలీసులు కళ్ళు గప్పి మట్కారాస్తూ వస్తున్న బీటర్ ను ఎట్టకేలకు పోలీసులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు . ఇందుకు సంబంధించి ఎస్సై సాకే లోకేష్ అందించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి .మడ శిర పట్టణం కు చెందిన తిప్పేస్వామి విలాస జీవనం అలవాటు పడి ఎవరికీ అనుమానం రాకుండా హిందూపురం రోడ్డులో సెలూన్ షాపును ఏర్పాటు చేసుకొని గుట్టుగా మట్కా బీటర్ అవతారం ఎత్తాడన్నా రు. కాదా తిప్పేస్వామి గడిచిన ఐదు నెలలుగా మట్కా రాస్తూ వస్తున్నట్లు తమకు సమాచారం ఉందన్నారు .అయితే బెటర్ ను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకోవాలని మాటు వేసామన్నారు .ఇందులో భాగంగానే శుక్రవారంసిబ్బందితో కూడా సెలూన్ షాప్ పై దాడి చేయగా తిప్పేస్వామిగా రెడ్ హ్యాండ్ గాదొరికినట్లు ఎస్ఐ తెలిపారు.బెటర్ తిప్పేస్వామి ని అదుపులో తీసుకొని అతను వద్దనుండి రూ7520 లు నగదు ఓ చెరవాణిని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

# రహదారి భద్రత వారోత్సవాలపై విద్యార్థులకు అవగాహన

### – బహుమతులు అందజేసిన ఎంవిఐ వరప్రసాద్, హెచ్ఎం నాగరాజు



కదిరి, మేజర్ న్యూస్ : రహదారి భద్రత వారోత్సవాలలో భాగంగా శుక్రవారం పట్టణంలోని వీవర్స్ కాలనీలో ఉన్న మున్సిపల్ హై స్కూల్ విద్యార్థులకు అవగా హన కల్పించారు. ఈ కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగరాజు అధ్యక్షతన ఏర్పాటు చేయగా ముఖ్యఅతిథిగా కదిరి ఎంవిఐ ప్రసాద్ హాజర య్యారు. 18 ఏళ్ళు నిండిన వారు డ్రైవింగ్ చేయాలని, మద్యం సేవించి డ్రైవింగ్ చేయరాదని, ద్విచక్ర వాహనం నడిపేటప్పు డు హెల్మెట్ పెట్టుకోవాలని, కారు డ్రైవర్ సిటీ బెల్టు తప్పక పెట్టుకో వాలని సూచించారు. డ్రైవింగ్ చేసే సమయంలో సెల్ ఫోన్ లో మాట్లాడరాదని తెలిపారు ప్రాణం అతి ముఖ్యమైనది కాబట్టి రహదారి భద్రత ప్రమాణాలను విద్యార్థులు తమ తల్లిదండ్రులకు తెలియజేయాలని సూచించారు. అనం తరం విద్యార్థు లకు రహదారి భద్రత నియమాలు – రహదారి ప్రమాదాల నివారణ పై వ్యాచా రచన పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనబరచిన ముగ్గురు విద్యార్థులకు హెల్మెట్ నగదు ప్రోత్సాహక బహుమతులు అంద జేశారు. పాఠశాలలో భద్రతా వారోత్సవాల పై అవగాహన కల్పించడంపై హెచ్ఎం నాగరాజు ఎంవిఐకి ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో ఏఎం వీఐ రాజేష్, కిషోర్ కుమార్ రెడ్డి రిటైర్డ్ ఉపాధ్యాయులు రమణ, ఉపాధ్యా యులు పాల్గొన్నారు.

# పర్యావరణాన్ని కాపాడటం మనందరి బాధ్యత



**పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** అడవులను సంరక్షించుకొని పర్యావరణాన్ని కాపాడుకోవడం మనందరి బాధ్యత అని పర్యావరణవేత్త డాక్టర్ భాస్కర్ నాయుడు పేర్కొన్నారు. ఆయన శుక్రవారం పుట్టపర్తి మండల పరిధిలోని వెంగళమ్మ చెరువు ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ దాని విశిష్టత పైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ప్రకృతి పుష్కలంగా ఉంటే ఆహారం, ఆక్సిజన్ ,నీరు భూమి వాతావరణం సమపాళ్లలో కొరత లేకుండా ఉంటాయని, ఆ ప్రాంతమంతా సుభిక్షంగా ఉంటుందని.ఇందులో భాగంగా విద్యార్థుల బాధ్యతలు, వారిభవిష్యత్తు, ప్రకృతిని ఎలా కాపాడుకోవాలి, ప్రకృతి అంటే ఏమిటి. అన్న విషయాలపై,పూర్తి సమాచారాన్ని విద్యార్థులకు తెలియజేశారు. వెంగళమ్మ చెరువు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ఏ విద్యార్థయినా ఉత్తమంగా రాణించాలంటే, పర్యావరణాన్ని కాపాడుకోవడం మన బాధ్యతగా భావించి, ప్రకృతి ద్వారా అధిక మొత్తంలో ఆక్సిజన్ తీసుకొని శక్తివంతం కావాలనీ ప్రకృతిని పరిరక్షించాలనీ అప్పుడే మానవ మనుగడ సాధ్యమవుతుందని తెలిపారు. విద్యార్థులు ప్రకృతిని కాపాడుతామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమానికి నేషనల్ హ్యూమన్ రైట్స్ కల్చర్ నేచర్ డెవలప్మెంట్ ఆర్గనైజేషన్ జిల్లా ఉపాధ్యక్షులు సుధాకర్ నాయుడు పిఈటి రామకృష్ణ పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రహావిష్కరణను విజయవంతం చేయండి

గాండ్లపెంట, మేజర్ న్యూస్:
ఆంధ్రప్రదేశ్ రెడ్డిసంఘం అధ్వర్యంలో ఈ నెల 7న (ఆదివారం) అనంతపురం ఆర్ట్స్ కాలేజ్ వద్ద నిర్వహించే ఉయ్యాలవాడ నరసిం హారెడ్డి కాంస్య విగ్రహా విష్కరణ కార్యక్రమానికి ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజ యవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంఘం జిల్లా కార్య దర్శి చవ్వా శ్రీనివా సరెడ్డి, మధుసూదన్ రెడ్డిలు పిలుపు నిచ్చారు. శుక్రవారం పత్రిక విలేకరుల సమా వేశంలో కరపత్రాలను ఆవిష్కరించారు. రెడ్డి సంఘం నాయకులు మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ స్వాతం త్ర్య సమరయోధుడు, రేనాటి యోధుడు, ఆంగ్లేయులను తరిమి కొట్టి, గడగడలా డించి న రెడ్డి కులస్థుల ముద్దుబిడ్డ, దేశం కోసం ప్రాణాలను అర్పించిన ఆయన త్యాగం మరువలే నిదని కొనియాడారు . ఈ విగ్రహావిష్కరణతో పాటుగా రెడ్డి ఆత్మీయ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్ర మంలో ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గంగుల కుంట నరేష్ కుమార్ రెడ్డి, గట్టిరెడ్డి భయ పరెడ్డి పాల్గొంటారని తెలిపారు. ఈ సమా వేశంలో రాజారెడ్డి, లోకేశ్వర్ రెడ్డి, నాగా ర్జున రెడ్డి, తిమ్మారెడ్డి,రంగారెడ్డి, శ్రీనివా సులు రెడ్డి, ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్ ఇవ్వడం సీఎం జగన్ లక్ష్యం

### – ఛైర్పర్సన్ నళిని, జడ్పీటీసీ అనంతరాజు



రొళ్ల, మేజర్ న్యూస్ : రాష్ట్రములో అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛను అందించడం సీఎం జగన్ ప్రభుత్వ లక్ష్యం అని ఛైర్పర్సన్ నళిని, జడ్పీటీసీ అనంతరాజు పేర్కొన్నారు. శుక్రవారం రొళ్ల మండలం కేంద్రం లోని లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం ఆవరణం లో పెంచిన పింఛన్, కొత్త పింఛను ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. వైస్సార్ పింఛన్ పథకం లో భాగంగా లబ్ధిదారుల మధ్య పండుగ వాతావరణం లో 68 కొత్త పింఛన్లు, 5300 మందికి పెంచిన పింఛను డబ్బులతో పాటు మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీఎం జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం వైస్సార్ పెన్షన్ కానుక ద్వారాకొత్త ఏడాదికి 3000 వేల రూపాయలు పింఛను తో పాటు అర్హులకు కొత్త పింఛను మంజూరు చేసినట్లు తెలిపారు.పండుగ ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ ఆజాద్, వైస్ ఎంపీపీ రత్నమ్మ,జేసీస్ కన్వీనర్ నాగేంద్ర,తదితరులు పాల్గొన్నారు.

## బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీని వేగవంతం చేయండి



రొళ్ల, మేజర్ న్యూస్ : రొళ్ల మండల వ్యాప్తంగా బాబు ష్యూరిటీ భవిష్యతుకు గ్యారెంటీ కార్యక్రమం గత మూడు రోజులు నుంచి మందకొడిగా జరుగుతోంది.దింతో ప్రతీ ఒక్కరు ఈ కార్యక్రమంను వేగవంతం చేయలని మడకశిర నియోజకవర్గ ఇన్చార్జ్ గుండుమల తిప్పేస్వామి ఆదేశాల మేరకు కన్వీనర్ దాసిరెడ్డి తెలియజేసారు., ప్రధాన కార్యదర్శులు,క్లస్టర్, యూనిట్,బూత్, ఇంఛార్జ్ లు అందరూ ఈ నెల (జనవరి) 10 తేది లోపల 90% పూర్తిచేయలని కోరడం జరిగింది. కావున ఇప్పుడు అన్నీ మండల కన్వీనర్ల కు కూడా టెలిగ్రామ్ బాట్ ఇచ్చారు. కావున అన్నీ మండలాలు తేదాపా నాయకులు 90% పూర్తి చేయని క్లస్టర్, బూత్, యూనిట్ ఇంఛార్జు, తెలుగుదేశం పార్టీ నాయకులు అన్నీ అనుబంధ సంఘాల నాయకులు అందరికీ మడకశిర తెలుగు దేశం పార్టీ కార్యాలయం బాలాజీ నగర్ లో మండలాలు వారిగా జనవరి 12 తేదీ జరిగే సమీక్ష సమావేశంకు తప్పకుండ హాజరుకావాలని తెలియజేసారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల సొమ్ము జమ : కలెక్టర్

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి నవరత్నాలు – ద్వైవార్షిక నగదు మంజూరు కింద అర్హులై ఉండి ఏ కారణం చేతనైనా సంక్షేమ పథకాలు అందని వారికి నగదు పంపిణీ చేసే కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాల్గొన్నారు.అనంతపురం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, రాష్ట్ర నాటక అకాడమీ చైర్ పర్సన్ ప్రమీల, డిసిసిబి చైర్ పర్సన్ లిఖిత, డీఆర్డీఏ పిడి నరసింహారెడ్డి, డిటిసి వీర్రాజు, బిసి కార్పొరేషన్ ఈడీ సుబ్రహ్మణ్యం, చేనేత జౌళి శాఖ ఎడి అప్పాజి, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నవరత్నాలు – ద్వైవార్షిక నగదు మంజూరు కింద అర్హులై ఉండి ఏ కారణం చేతనైనా సంక్షేమ పథకాలు అందని 3,159 మంది లబ్ధిదారులకు 4,89,84,106 రూపాయలు మంజూరు కావడం జరిగిందన్నారు. అందులో ఈబీసీ నేస్తం కింద 201 మంది లబ్ధిదారులకు రూ.30.15 లక్షలు, జగనన్న అమ్మఒడి పథకం కింద 2,045 మంది లబ్ధిదారులకు 2,91,51,106 రూపాయలు, జగనన్న చేదోడు కార్యక్రమం కింద 653 మంది లబ్ధిదారులకు రూ.65.30 లక్షలు, వైఎస్సార్ కళ్యాణమస్తు వైఎస్సార్ షాదీ తోఫా కార్యక్రమం కింద



101 మంది లబ్ధిదారులకు రూ.76.95 లక్షలు, వైఎస్సార్ కాపు నేస్తం కింద 34 మంది లబ్ధిదారులకు రూ.5.10 లక్షలు, వైఎస్సార్ నేతన్న నేస్తం పథకం కింద 32 మంది లబ్ధిదారులకు రూ.7.68 లక్షలు, వైఎస్సార్ వాహన మిత్ర పథకం కింద 93 మంది లబ్ధిదారులకు 13.15 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందన్నారు. అర్హులై ఉండి ఏ కారణం చేతనైనా సంక్షేమ పథకాల లబ్ధి అందని వారికి లబ్ధి అందించడంలో భాగంగా నవరత్నాలు – ద్వైవార్షిక నగదు మంజూరు కింద రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి లబ్ధి చేకూర్చడం జరిగిందన్నారు. ప్రభుత్వం అందించిన ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలన్నారు. జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి దేశంలో ఎక్కడా లేనివిధంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. నవరత్నాలు – ద్వైవార్షిక నగదు మంజూరు కింద అర్హులై ఉండి ఏ కారణం చేతనైనా సంక్షేమ పథకాల లబ్ధి అందని వారికి లబ్ధి అందించడం ఎంతో గొప్ప విషయమ న్నారు. అనంతరం లబ్ధిదారులకు 4,89,84,106 రూపాయల మెగా చెక్కును జిల్లా కలెక్టర్, జిల్లా పరిషత్ చైర్ పర్సన్, అందించడం జరిగింది. ఈ సందర్భంగా లబ్ధిదారులు అభిప్రాయాలు తెలియజేశారు.


జనం కోసమే

సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.

ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116



విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
నార్పల, కూడేరు, యల్లనూరు,
విడపనకల్లు, పుట్లూరు


# మాట తప్పని ముఖ్యమంత్రి జగనన్న : ఎమ్మెల్యే దుద్దుకుంట

**బుక్కపట్నం మేజర్ న్యూస్ :** బుక్కపట్నం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం దగ్గర వైఎస్ఆర్ పెన్షన్ కానుక మూడువేల రూపాయలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పుట్టపర్తి శాసనసభ సభ్యులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి విచ్చేశారు ఎమ్మెల్యే మాట్లాడుతూ జగనన్న సీఎం అయ్యాక ప్రతినెల ఏదో ఒక సంక్షేమ పథకం పేరుతో పేద ప్రజల పండుగ జరుపుకుంటున్నారని సంక్షేమ పథకాలను మన గడప దగ్గరికి వస్తున్నాయి అన్నారు ముఖ్యమంత్రి జగనన్న చలువతో సత్యసాయి జిల్లా చరిత్రలో నిలిచిపోయే జాతీయ రహదారి సత్యసాయి జిల్లా ఏర్పాటు చెరువులకు నీరు ఇలా ఎన్నో అభివృద్ధి పనులు చేయగలిగామన్నారు 2019 ఎన్నికల్లో మేనిఫెస్టోలో అవ్వ తాతలకు ఇచ్చినటువంటి హామీలో భాగంగా పెన్షన్ పెంచుకుంటూ మూడు వేల రూపాయలు అందిస్తున్నారని కరోనా లాంటి కష్ట పరిస్థితుల్లో ఇచ్చిన మాట తప్పని సీఎం జగనన్న అని అలాంటి వ్యక్తిని మరొకసారి ముఖ్యమంత్రిగా అధికారంలోకి వస్తే మరెన్నో సంక్షేమ పథకాలు అందిస్తారని అందుకే మరోసారి సీఎం గా జగనన్నని ఆశీర్వదించాలన్నారు గతంలో డ్వాక్రా రుణమాఫీ అని పేదలకు రుణమాఫీ చేయకపోగా వడ్డీ మీద వడ్డీ వేసి బంగారం బ్యాంకులో పాలు చేసిన ఘనత చంద్రబాబు నాయుడుకి దక్కుతుందన్నారు దత్తపుత్రుడు చంద్రబాబు నాయుడు ఎల్లో మీడియా



అందరూ కట్టకట్టుకుని వచ్చిన జగన్ అన్న జన సమూహం ముందుకు కొట్టుకుపోక తప్పదని ధీమా వ్యక్తం చేశారు రాత్రిపూట అభివృద్ధి పనులకు టెంకాయ కొట్టి పగలు కంటికి కనపడని వ్యక్తి పల్లె రఘునాథ్ రెడ్డి అన్నారు బుక్కపట్నం మండల వ్యాప్తంగా ఏ ఊరిలో చూసినా కాళీ గోడలకు టిడిపి చెత్త రాతలు దర్శనమిచ్చేవని అభివృద్ధి కనపడేది కాదన్నారు చంద్రబాబు పవన్ బాబు లోకేష్ బాబు పల్లె బాబు ఈ దొంగబాబులు అబద్దాలతొ ప్రజలు ముందుకు వస్తే ప్రజలు మోసపోకూడదు అన్నారు 2024 ఎన్నికల్లో ఈ తప్పుడు హామీలు ఇచ్చే నాయకులకు తగిన బుద్ధి చెప్పి జగనన్నను మరోసారి సీఎం గారి ఆశీర్వదించాలన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ శ్రీధర్ రెడ్డి జెడ్పిటిసి శ్రీలత గోవర్ధన్ రెడ్డి మండల కన్వీనర్ సుధాకర్ రెడ్డి జిల్లా వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు అవుటాల రమణారెడ్డి ఎంపీడీవో జి శ్రీనివాసులు మండల అగ్రి చైర్మన్ వెంకట చౌదరి బుక్కపట్నం సర్పంచ్ కత్తే నాగలక్ష్మిరాజు బుచ్చయ్య గారి పల్లి సర్పంచ్ రవి ఎంపీపీ పార్వతీ పతంజలి ఎంపిటిసి నీలూరి పద్మావతి ఈశ్వర్ మండల మైనార్టీ కన్వీనర్ ఖాదర్ భాషా డీలర్లు సలీం పసల నాగభూషణం తదితర వైఎస్ఆర్సిపి నాయకులు పార్టీ కార్యకర్తలు సచివాలయ సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

# హిందూపురంలోనే నివాసం ఉంటాను

## – ఎమ్మెల్సీ మహమ్మద్ ఇక్బాల్

చిలమత్తూరు, మేజర్ న్యూస్ : హిందూపురం పట్టణం పరిగి రోడ్డు నందు జరిగిన పవిత్ర "ఇస్తామా" ప్రార్ధన కార్యక్రమంలో పాల్గొనడానికి హిందూపురంకు ఎమ్మెల్సీ షేక్ మహమ్మద్ ఇక్బాల్ విచ్చేశారు. ఇందులో భాగంగా చిలమత్తూరు మండలం జెడ్పిటిసి అనూష అయినటువంటి వాళ్ళ మామ నాగరాజు యాదవ్ ఇంటికి వచ్చి మర్యాదపూర్వకంగా ఎమ్మెల్సీ షేక్ మొహమ్మద్ ఇక్బాల్ విచ్చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి హిందూపురం నుండి చైర్మన్ ఇంద్రజ, హిందూపూర్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పురుషోత్తం రెడ్డి, చిలమత్తూరు మండలం నాయకులు సీనియర్ నాయకుడు రాజారెడ్డి, ఎంపీటీసీ జగన్ మోహన్ రెడ్డి, పుట్టపర్తి శంకర్ రెడ్డి, వై ఎంపీపీ బయప్ప, వైయస్ ఎంపీపీ 2 అంజలి భర్త అయినట్టు బాబు ప్రసాద్, ఎంపీటీసీ భర్త నాగరాజ్ స్వామి, మాజీ సింగిల్ విండో నరసింహారెడ్డి, చౌడప్ప, చాగలేర్ సర్పంచ్ భర్త జనార్దన్ రెడ్డి, కృష్ణారెడ్డి, మీసాల కృష్ణ, పిసిసి రమేష్, స్టోర్ డీలర్ అస్వతప్ప, దాదా పీర్, వీరాపురం రామాంజి, హిందూపురం రాజేష్ యాదవ్, అర్జున్ రెడ్డి, చేనేపల్లి నాగప్ప కిష్ట, మరకొత్తపల్లి బాబు రెడ్డి, మొరంపల్లి నారాయణస్వామి, ఎంపిటిసి కొండపన్న, తుమ్మలకుంట నెంబర్ షామీర్, కంచెట్టుపల్లి నాగిరెడ్డి, దిగువ తుమ్మలకుంట కుంట నంజప్ప, చెక్ పోస్ట్ శెట్టి కొడికొండ ఎంపీటీసీ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అందరూ మాట్లాడుతూ మీరు హిందూపూర్ లో ఉంటే మాకు అందరికీ బాగుంటుందని ప్రతి ఒక్క నాయకులు కోరుకొన్నారు. అందుకు ఎమ్మెల్సీ సానుకూలంగా స్పందిస్తూ మీరెవరు ఆధైర్య పడకండి నేను వచ్చి హిందూపురం పట్టణంలోనే నివాసం ఉంటానని అందరికీ కార్యకర్తలకి భరోసా ఇచ్చి ధైర్యం నింపాడు. మన రాష్ట్రంలో 2024 లో ఎలాగైనా సీఎం జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేసుకోవాలని తెలిపారు.



# ప్రతి కుంటుంబానికి మెరుగైన వైద్యం : ఎమ్మెల్యే

## – పెంచిన పింఛన్లు లబ్ధిదారులకు పంపిణీ

**కదిరి, మేజర్ న్యూస్ :** కదిరి రూరల్ మండలంలోని కుమ్మరవాండ్ల పల్లి –1 గ్రామ సచివాలయం పరిధిలో నూతనంగా నిర్మించిన ఆరోగ్య భవనంను శుక్రవారం శాసనసభ్యు లు డాక్టర్ పి వి సిద్దా రెడ్డి ప్రారం భించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ



ముఖ్య మంత్రి వైయస్ జగన్మో హన్ రెడ్డి ప్రతి గడప కు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యం గా గ్రామ సచివాల యం పరిధిలో వెల్నెస్ సెంటర్ ను, ప్రతి మం డల పరిధిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, అర్బ న్ పరిధిలో అర్బన్ హెల్త్ సెంటర్లను నిర్మిం చి పేద వారికి ఆధు నిక వైద్యం అందిం చడం జరుగుతున్నదన్నారు. నాడు– నేడు కార్యక్రమం ద్వారా ప్రతి ప్రభుత్వ వైద్యశాలను ఆధునికీకరించి అత్యా ధునికమైన వసతులు కల్పించారన్నారు. తన తండ్రి ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ పథకంలో రూ. 1000 దాటిన ప్రతి జబ్బును చేర్చి పేదవారికి కార్పొరేట్ వైద్యాన్ని అందు బాటులోకి తీసు కొచ్చారన్నారు. నిరంతరం ప్రజల కోసం శ్రమిస్తూ ప్రజా నాయకుడిగా పేరు తెచ్చుకున్న జగన్మోహన్ రెడ్డికి ప్రజలందరి తరపున ధన్యవాదాలు తెలియ జేశారు. మంచి భవ నాలను నిర్మించి అందు బాటులోకి తీసుకువచ్చిన కాంట్రా క్టర్ ను అందులకు సహకరించి నిర్మాణానికి చేదోడుగా ఉన్న ప్రతి ఒక్కరిని ఎమ్మెల్యే గారు అభినందిం చారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్ధారెడ్డి పెంచిన పింఛన్లను లబ్ధిదా రులకు పంపిణీ చేశారు. ఈ కార్య క్రమంలో అధికారులు, వైసిపి నాయకులు ఉన్నారు.

# అంగన్వాడి సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

**- అంగన్వాడి అధ్యక్ష కార్యదర్శులు సరస్వతీ, చంద్రకళ**

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** గత 25 రోజులుగా అంగన్వాడీ కార్యకర్తలుగా తాము న్యాయమైన సమస్యల కోసం సమ్మె చేస్తుంటే స్పందించకపోవడం బాధాకరమని, ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి, వెంటనే మా సమస్యలను పరిష్కరించి అమలు చేసేలా చర్యలు చేపట్టారని అంగన్వాడీ అధ్యక్ష కార్యదర్శులు సరస్వతి, చంద్రకళ పేర్కొన్నారు. అనంతరం నిరవధిక సమ్మెలో భాగంగా నల్ల రిబ్బన్లు కట్టుకొని నినాదాలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం పై నిరసన వ్యక్తం చేశారు. మా సమ్మెను ఆనగదొక్కడానికి రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని చర్యలు తీసుకున్న భయపడేది లేదని, ప్రాణ త్యాగానికైనా తాము సిద్ధమని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్వెచ్ భాష, పెద్దన్న, పోతక్క, దీన, మాంచాలని దేవి, చింతమ్మ, గోవిందమ్మ, కృష్ణవేణి, భువనేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



**మోకాళ్లపై నిలబడి మొక్కుతూ నిరసన తెలియజేసిన మున్సిపల్ వర్కర్స్ :** గత 11 రోజులుగా మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు, ఇంజనీరింగ్ కార్మికులు తమ సమ్మెను కొనసాగిస్తున్నారు. ఈ సందర్భంగా సిఐటియు ప్రధాన కార్యదర్శి అయూబ్ ఖాన్ మాట్లాడుతూ మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు, ఇంజనీరింగ్ కార్మికులుగా తమ సమస్యలను ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమని తెలిపారు. శిబిరం వద్ద మోకాళ్లపై నిలబడి, మొక్కుతూ, పొర్లు దండాలు చేస్తూ వినూత్నంగా నిరసన తెలియజేసిన ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేకపోవడం దారుణమన్నారు. కరోనా సమయంలో పారిశుద్ధ్య కార్మికులు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా తమ విధులను నిర్వర్తించారని వారు గుర్తు చేశారు. మరి అలాంటి కార్మికుల పైన నేటి రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు కక్ష ధోరణి సాధింపులు చేస్తుందో అర్థం కాలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యలు పరిష్కారమయ్యేంతవరకు పోరాటాలు ఆపమని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్పోర్ట్ రంగం నాయకులు రఫీ, మున్సిపల్ కార్మిక సంఘం నాయకులు మేకల బాబు, చెన్నకేశవులు, వెంకటేష్, దుర్గమ్మ, నర్సక్క, నారాయణస్వామి, మారుతి, ఇంజనీరింగ్ యూనియన్ నాయకులు అద్ర మహేష్, సురేష్, నాగరాజ్, అనిల్, పరమేష్ పాల్గొన్నారు.

## 12న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని

# విజయవంతం చేయండి



**- 15 విద్యార్థి సంఘాలు**

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** నూతన జాతీయ విద్యా విధానమును రద్దు చేయాలన్న డిమాండ్తో ఈ నెల 12వ తేదీ దేశ రాజధాని ఢిల్లీలో జరుగు పార్లమెంట్ మార్చ్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ప్రగతిశీల విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మంజుల నరేంద్ర విద్యార్థుల పిలుపు మేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు పిఎస్యు నాయకులు నందకిషోర్, ప్రశాంత్, సతీష్, శ్రీకాంత్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకుందాం అనే డిమాండ్లతోనే పార్లమెంట్ మార్చ్ నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేశవ్యాప్తంగా 50 వేల మంది విద్యార్థి సంఘాల నాయకులు విద్యార్థులు పాల్గొంటారని తెలిపారు. గత తొమ్మిది సంవత్సరాల కాలంలో బిజెపి ప్రభుత్వం దేశ సంపదను అమ్మేస్తూ ఉద్యోగ అవకాశాలు లేకుండా చేయడం దారుణమని వారు ప్రభుత్వం పై మండిపడ్డారు. విద్యార్థి, నిరుద్యోగ, యువత దేశంలో బిజెపిని వ్యతిరేకించాలని వారు పిలుపునిచ్చారు.

## అంగన్వాడీలకు ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు పోరాటం ఆగదు

**- సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు ఎన్ లోకేష్**



**డి హీరేహాల్, మేజర్ న్యూస్ :** రాష్ట్ర వ్యాప్తంగా ఐసిడిఎస్ సంస్థలో పనిచేస్తున్న అంగన్వాడి వర్కర్లకు జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను మరియు వారి సమస్యలను పరిష్కరించే వరకు ఈ పోరాటం ఆగదని, గత 25 రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడి వర్కర్లు తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ చేపడుతున్న నిరవధిక సమ్మెలో భాగంగా డి హీరే హాల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన శిబిరంలో దీక్షలు కొనసాగాయి. ఈ సందర్భంగా ఎన్ లోకేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ అంగన్వాడి వర్కర్ల సంక్షేమ పట్ల వారి సమస్యల పట్ల పట్టీ పట్టనట్లుగా వ్యవహరిస్తోందన్నారు. తాము అధికారంలోకొస్తే తెలంగాణ రాష్ట్రంలో ఇస్తున్నటువంటి వేతనాల కంటే అదనంగా వేతనాలను ఇస్తామని చెప్పిన ముఖ్యమంత్రి నాలుగున్నర సంవత్సరాలు గడుస్తున్న నేటికీ ఇచ్చిన హామీని అమలు చేయకుండా తుంగలో తొక్కడం ఎంత మేరకు సమంజసం అని ప్రశ్నించారు. కానీ వారి సమస్యలు పరిష్కరించకుండా బెదిరింపులకు పాల్పడడం సిగ్గుచేటు. ప్రస్తుతం బహిరంగ మార్కెట్లో నిత్యవసర సరుకులు ధరలు ఆకాశాన్ని అందుతున్నాయని ఇలాంటి తరుణంలో కేవలం 11500 రూపాయలతో అంగన్వాడీలు తమ కుటుంబాలను ఏ విధంగా పోషించుకుంటారో ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి అంగన్వాడీలకు కనీస వేతనాలు 26 వేల రూపాయలు ఇవ్వాలని, తెలంగాణ కన్నా అదనంగా వేతనాలు పెంచాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటిని అమలు చేయాలని, మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చి మినీ వర్కర్లకు ప్రమోషన్లు ఇవ్వాలని, ఐసిడిఎస్ కు బడ్జెట్ పెంచాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను అంగన్వాడి వర్కర్లకు వర్తింపజేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఈ ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేసి ఈ ప్రభుత్వంతో తాడోపేడో తేల్చుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ యూనియన్ నాయకులు ప్రాజెక్ట్ అధ్యక్షురాలు పి గోవిందమ్మ, అనురాధ, రూప, లలితమ్మ, ఎం మల్లికార్జున, రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యుడు గంగాధర మరియు మండల అంగన్వాడి వర్కర్లు, హెల్పర్లు పాల్గొన్నారు.

# షర్మిల చేరికతో కాంగ్రెస్ మరింత బలపడుతుంది

**- నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ రంగన అశ్వర్థ నారాయణ**

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** వైఎస్ షర్మిల తో కాంగ్రెస్ పార్టీ భవిష్యత్తులో మరింత బలపడుతుందని ధర్మవరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రంగన అశ్వత్థ నారాయణ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి వారసురాలు వైఎస్ షర్మిల కాంగ్రెస్ పార్టీలో చేరడంతో కాంగ్రెస్ పార్టీకి భవిష్యత్తులో పూర్వ వైభవం వస్తుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. షర్మిల కాంగ్రెస్ పార్టీలో చేరడం శుభపరిణామం అని తెలిపారు. ఇప్పటికే కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాలలో రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ వైపు మొగ్గుచూపి అత్యధిక మెజారిటీతో గెలిపించడం గర్వించదగ్గ విషయమని తెలిపారు. వచ్చే సార్వత్రిక ఎన్నికలలో కూడా ఆంధ్రప్రదేశ్లో కాంగ్రెస్ పార్టీ తప్పక విజయం సాధిస్తుందని తెలిపారు.



షర్మిలకు ఏ బాధ్యతలు అప్పగించిన వారి అడుగుజాడల్లో నడిచి కాంగ్రెస్ పార్టీ బలోపితానికి తనవంతుగా శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. ధర్మవరం నియోజకవర్గంలో చేనేత పరిశ్రమల యొక్క భద్రతకు, కార్మికుల శ్రేయస్సుకు తాను నిరంతరం అండగా ఉంటూ సమస్యలపై పోరాడుతానని తెలిపారు. ఆత్మహత్య చేసుకున్న చేనేత కుటుంబాలకు ఎక్స్గ్రేషియా విషయంలో తన వంతుగా పోరాటం చేసి అండగా ఉంటానని తెలిపారు.

# విజయవంతంగా కొనసాగుతున్న వికసిత్ భారత్ సంకల్ప యాత్ర

**హిందూపురం మేజర్ న్యూస్:-** హిందూపురం 27 వార్డు బాపూజీ మున్సిపల్ ప్రైమరీ స్కూల్ నందు శుక్రవారం ఉదయం అదేవిధంగా మధ్యాహ్నం 13వ వార్డు ఎన్టీఆర్ కాలనీ లో మున్సిపల్ స్కూల్ నందు కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మినిస్ట్రీ ఆఫ్ అగ్రికల్చర్ సెంట్రల్ సీడ్ డైరెక్టర్ రమేష్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వ లక్ష్యం అంత్యోదయ చిట్టచివరి మనిషికి కూడా సంక్షేమ పథకాలు అందాలన్న లక్ష్యంతో పని చేస్తుందన్నారు.అందులో భాగంగానే పేదలకు ఇల్లు,మహిళలకు ఉజ్వల పథకం కింద ఉచిత గ్యాస్ కనెక్షన్లు,అందరికీ ఆరోగ్యం ఉండాలని ఆయుష్మాన్ భారత్, ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన ద్వారా ఉచితంగా బియ్యం, ప్రధానమంత్రి కిసాన్ యోజన ద్వారా రైతులకు అనేక పథకాలు ఇలా అన్ని వర్గాలకు లబ్ధి చేకూర్చే విధంగా భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం పని చేస్తుందని తెలియజేశారు.కేంద్ర ప్రభుత్వ లక్ష్యం ఒకటే నాలుగు వర్గాల వారికి లబ్ధి చేకూరితే దేశం బాగుపడుతుందని వారిలో మొదటిది దేశంలోని యువతకు, మహిళలకు,రైతులకు, పేదలకు ఈ నాలుగు వర్గాల వారిని అభివృద్ధి



లోకి తెస్తే ఖచ్చితంగా అభివృద్ధి చెందిన దేశంగా భారతదేశ మారుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముందుండి నడిపించిన మెప్మా డిపార్ట్మెంట్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో 11 వార్డు కౌన్సిలర్ అంజలి, 27వ వార్డు కౌన్సిలర్ నాగేంద్రమ్మ, 13వ వార్డు కౌన్సిలర్ సునిత వెంకటేశ్వర రెడ్డి,హౌసింగ్ ఎ ఈ నారాయణరెడ్డి, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి అమర్ దేవేంద్ర,అసెంబ్లీ కన్వీనర్ ఆదర్శ్ కుమార్,బిజెపి సీనియర్ నాయకులు పిడి పార్థసారథి,మహిళా మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు భాగ్యమ్మ,అనిత,బీజేవైఎం జిల్లా అధ్యక్షులు రవితేజారెడ్డి,హిందూపురం పట్టణ అధ్యక్షులు నగేష్, సీనియర్ నాయకులు శ్రీరాములు,శేఖర్,కిష్టప్ప,జనార్ధన్,లక్ష్మణ్,జై సింహా, బీజేవైఎం జిల్లా కార్యదర్శి సునీల్, శ్రీనివాసులు,బలరాం,వినయ్, ప్రభుత్వ అధికారులు,స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# మూడవ రోజు కొనసాగిన ఏపీ మున్సిపల్ వర్కర్స్ నిరాహార దీక్షలు

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర మూడవరోజు నిరవధిక నిరాహార దీక్షలను కొనసాగించడం జరిగింది. ఈ సందర్భంగా ట్రేడ్ యూనియన్ శాఖ కార్యదర్శి నరసయ్య , గౌరవ అధ్యక్షులు వీరభద్ర స్వామి, అధ్యక్షులు కొండయ్య, ఎఐటియుసి మండల కార్యదర్శి ఈశ్వరయ్య లు భారత రాజ్యాంగాన్ని లిఖించిన బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం చుట్టూ చెవిలో పూలతో,



మోకాళ్ళతో ప్రదక్షణ చేస్తూ నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, రమేష్, శీనా, రవి, లక్ష్మన్న, లీలావతి, రామాంజనమ్మ, మహాలక్ష్మి మొదలగువారు పాల్గొనడం జరిగింది. సంఘీభావంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ గోవిందు, మున్సిపల్ లైటింగ్ సెక్షన్ భాషా, ఇంజనీరింగ్ విభాగ నాయకులు మల్లేష్, సురేష్, సిఐటియు నాయకులు నరసయ్య, జగదీష్ మొదలగు వారు సంఘీభావం తెలపడం జరిగింది.



## అంగన్వాడీల సమ్మెకు తెలుగు యువత నాయకుల సంఘీభావం

నల్లమాడ, మేజర్ న్యూస్ : అంగన్వాడీల సమ స్యల పరిష్కా రం కోసం 25 రోజులుగా వివిధ రూపాలలో నిర్వహిం చడం జరుగుతోంది. అందులో భాగంగానే శుక్రవారం నిరసన కార్యక్రమాలు నిర్వ హించడం జరుగుతుంది. రాష్ట్ర యూని యన్ పిలుపు మేరకు స్థానిక ఎంపీడీవో కార్యాలయ ఆవరణంలో అంగన్వాడి కార్యకర్తలు, హెల్పర్లు మోకాళ్లపై నిలబడి, కళ్ళకు గంతులు కట్టు కొని నిరసన కార్యక్ర మం నిర్వహించారు. విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ నాయకులు తెలుగు యువత అధ్యక్షులు కే. శివ ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో వారికి సంఘీభావం తెలియ జేసి నిరసన కార్య క్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగ న్వాడీలకు ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన హామీలు నెరవే ర్చాలని అవి నెరవే ర్చకుండా కాలయాపన చేయడంతో పాటు సమాన పని సమాన వేతనం హెచ్ఆర్ పాలసీ మినీ అంగ న్వాడీలకు మెయిన్ అంగన్వాడీలతో పాటు జీతాలు చెల్లించాలని ప్రభుత్వ ఉద్యోగులకు సమానంగా అంగన్వాడీలను గుర్తించి ఉద్యోగ భద్రత కల్పిం చాలని డిమాండ్ తమ సమస్యలు పరిష్క రించేంత వరకు ఉద్య మం ఆపే ప్రసక్తే లేదని యూనియన్ నాయకురాలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు లీడర్ రంగ మ్మ, సెక్టర్ యూనియన్ లీడర్ పద్మావతి, మేరీ, సుజాత , లక్ష్మీ దేవి, కమలమ్మ, అరు ణమ్మ, రమణమ్మ, గంగాదేవి కమలమ్మ తోపాటు తెదేపా పుట్టపర్తి నియోజకవర్గ అధ్యక్షులు ఓబుల్ రెడ్డి, పుట్టపర్తి నియో జకవర్గ నాయకులు నాగభూషణం నాయుడు, మైలే రామచంద్ర , తెలుగు మహిళ నాయకురాలు మణికుమారి, మైనార్టీ నాయకుడు బాబావలి, మధుసూదన్ రెడ్డి, ఐటీ టిడిపి మహేష్, వెంకట్రామిరెడ్డి, మాజీ డీలర్ కిరణ్ కుమార్, ముని, చంద్రశేఖర్ రెడ్డి, రవి నాయక్, అన్ని గ్రామాల అంగన్వాడీ కార్యకర్తలు ఆయాలు పాల్గొన్నారు.

## కళ్లకు గంతలు కట్టుకొని అంగన్వాడీల నిరసన

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : ఒడిసి, అమడగూరు మండలాల అంగన్ వాడి కార్య కర్తలు 25వ రోజు మోకాళ్లపై, కళ్లకు గంతలు కట్టు కొని నిరసన తెలపగా, సిఐటియు నాయ కులు సమ్మెలో పాల్గొ నడం జరిగింది. జగనన్న ఇప్పటికైనా స్పందించాలన్నారు. సిఐటియు శ్రీరాములు అధ్యక్షులు, కుళ్లాయ ప్ప మాట్లాడుతూ అంగ న్వాడీ కార్మికు లకు ఉద్యోగ భద్రత కల్పించాలి, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనం 26,000 ఇవ్వాలి, పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలి, గ్రాడిటీ సౌకర్యం కల్పించాలి, మినీ వర్కర్లను మెయిన్ వర్కర్లుగా గుర్తించి, మెయిన్ వర్కర్ తో పాటు జీతం ఇవ్వాలన్నారు. ఆయా లకు ప్రమోషన్ సౌకర్యం కల్పించా లి,ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయా లన్నారు. ఈ కార్యక్రమంలో మండల అంగ న్వాడీ యూనియన్ ఆశీర్వా దమ్మ, వరల క్ష్మి, మణిమాల,కిష్టమ్మ, వరలక్ష్మి, కమలమ్మ. అరుణమ్మ, సరళమ్మ. కిష్టమ్మ, పద్మావతి, అశ్వనమ్మ, మినీ వర్కర్లు కమలమ్మ, శశికళ కుమారి, అంగన్వా డీ వర్కర్లు పాల్గొన్నారు.

## నిత్యవసర సరుకులు

## సకాలంలో అందజేయండి : తహసిల్దార్

అమడగూరు, మేజర్ న్యూస్ : నిరుపేదల ఆహార సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇంటింటికి నిత్యాస సరుకులు పంపిణీ చేయాలని ఉద్దేశంతో ప్రత్యేకంగా వాహనాల ద్వారా రేషన్ తో పాటు, నిత్యవసర సరుకులు పంపిణీ చేస్తున్నామని అందులో లబ్ధిదా రులకు ఎలాంటి ఇబ్బం దులు తలెత్తకుండా రేషన్ బియ్యం పంపిణీ చేయాలని తహసిల్దార్ వెంకటరెడ్డి మండలం లోని ఎండియు ఆపరే టర్లకు ఆదేశించారు. శుక్రవారం మండల పరిధిలోని ఎగువ గువ్వలపల్లిలో ఇంటింటా బియ్యం పంపిణీ పై తాసిల్దార్ వెంకట్ రెడ్డి తనిఖీ చేశారు. సందర్భంగా తాసిల్దార్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ నిరుపే దల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇంటింటికి రేషన్ తో పాటు, నిత్యావసర సరుకులు ఇంటి వద్దకే అందించే ఉద్దేశంతో ప్రత్యేక వాహనాల ద్వారా ప్రతి ఇంటికి నిత్యావసర సరుకులు అందిస్తున్నామని వాటిలో ఎలాంటి అవ కతవకలకు పాల్ప డ కుండా నిరుపేదలకు రేషన్ బియ్యం అందిం చాలని తాసిల్దార్ వెంకటరెడ్డి సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ఎవరైనా నిరు పేదలకు నిత్యావసర సరుకులు పంపిణీలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తీసు కుంటామని తాసిల్దార్ హెచ్చరించారు.



## పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని బిజెపి నాయకులు శుక్రవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో మున్సిపల్ అధికా రులకు వినతిపత్రం అందజేశారు. బిజెపి జిల్లా అధ్యక్షులు సంధి రెడ్డి శ్రీనివాసులు గ మాట్లాడుతూ గత పది రోజులుగా జిల్లావ్యాప్తంగా వందలాది సంఖ్యలో ఎంతోమంది పారిశుద్ధ్య కార్మికులు వారికి రావాల్సిన న్యాయసమ్మతమైన సమాన పనికి సమాన వేతనం కూడా ఇవ్వలేని దుస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని, మాట తప్పను మడమ తిప్పను అని చెప్పి రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చివరికి అన్ని వర్గాలను మోసం చేస్తూ చెత్త మీద పన్ను వేస్తూ చివరికి ఆ చెత్తను నిర్మూలించే పారిశుద్ధ కార్మికుల జీవనాల వ్యవస్థను కూడా భ్రష్టు పట్టించాడని ధ్వజమెత్తారు. నగరంలో ఎక్కడ చూసినా చెత్త పేరుకొని పోయి నగరం మొత్తం దుర్గంధ భరితమైందని, పారిశుద్ధ కార్మికులు చేస్తున్న సమ్మెను వారి న్యాయబద్ధమైన కోరికలను నెరవేర్చి సమ్మె విరమింప చేయించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయుకులు రత్నామయ్య, రామచంద్రయ్య,జిల్లా ప్రధాన



కార్యదర్శిలు డాక్టర్ కోనంకి శ్రీధర్, అశోక్ రెడ్డి,కో కన్వీనర్ , దేవిరెడ్డి లక్ష్మీదేవి, అసెంబ్లీ కన్వీనర్ అశోక్, కో కన్వీనర్ అంజిబాబు ,లలిత్ కుమార్, వెంకటేశ్వర్ రెడ్డి, రాజేష్, మహిళా మోర్చా జోన్ ఇన్చార్జ్ రూప , మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు అనంత కుమారి , ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు నాగేంద్ర, కార్యాలయ కార్యదర్శి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## గంగిరెద్దుకు అంగన్వాడీల వినతిపత్రం

**పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్ :**

పుట్టపర్తి ఆర్డిఓ కార్యాలయం ముందు శుక్రవారం ధర్నా కార్యక్రమం నిర్వహించరు. ఈ సందర్భంగా వారు గంగిరెద్దుకు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీలు ఉదయం పదిగంటల నుండి నాలుగు గంటల వరకు ఆరడివో కార్యాలయం ముందు బైఠాయించి ధర్నా నిర్వహించారు. సంక్రాంతి సందర్భంగా గంగిరెద్దుల కు ప్రజలు కోర్కెలు తీర్చమని వేడుకుంటారో అదేవిధంగా ముఖ్యమంత్రి కి అంగన్వాడీల కోర్కెలు తీర్చేందుకు మనసు ప్రసాదించాలని వారు గంగి రెండుకు మొరపెట్టుకున్నారు. అంగన్వాడి డిమాండ్లపై 25 రోజుల నుండి ధర్నాలు నిర్వహిస్తున్న స్పందించకపోవడం పై ఆయనకు మంచి మనసు ప్రసాదించాలని ఈ సందర్భంగా గంగిరెద్దుకు వినతిపత్రం అందజేశారు. అంతేకాక విద్యాశాఖ మంత్రి బోచ్చా సత్యనారాయణ అంగన్వాడీల జీతాలు పెంపు దల సాధ్యం కాదని తెగేసి చెప్పారని, వారికి జీతాలు పెంచడం కంటే మరిన్ని సంక్షేమ పథకాలకు బటన్ నొక్కడం మంచిదని తెలపడంపై వారు మండిపడ్డారు. మీరు సంక్షేమ పథకాలకు తోపాటు ఉద్యోగ కార్మికులను కూడా సమానంగా చూసుకోవాలని అలా చూసుకోకుండా సంక్షేమ పథకాలు పొందే వారితోనే ఓట్లు



వేయించుకుంటారా అని అంగన్వాడీలు ప్రశ్నించారు. అంగన్వాడీలకు జీతాలు పెంపు అనవసరమని చెప్పడం తో తమకు ఎంతో బాధ కలిగిందని, మీరు సంక్షేమ పథకాలకు బటన్ నొక్కితే మా అంగన్వాడీల సత్తాను వచ్చే ఎన్నికల్లో బటన్ నొక్కి చూపుతామని వారు తెలిపారు. ఈ సందర్భంగా ఆర్టీవో కార్యాలయం ముందు బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. నేటితో 25 రోజులు పూర్తి కావస్తున్న ప్రభుత్వ అంగన్వాడీలను జీతాలు పెంపుదల విషయంపై స్పందించకపోవడం పట్ల వారు తీవ్రంగా ప్రభుత్వంపై మండిపడ్డారు. ఈ ధర్నా కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఈ ఎస్ వెంకటేష్, బ్యళ్ళ అంజి, ప్రాజెక్టు సెక్టారు లీడర్లు అంగన్వాడీ , మినీ అంగన్వాడి కార్యకర్తలు ఆయాలు, తదితరులు పాల్గొన్నారు.

### ఫిక్స్ డిపాజిట్లపై అత్యధిక వడ్డీ రేటు 8.3% అందిస్తున్న

## అనంత ప్రగతి గ్రామీణ బ్యాంక్

### – రీజినల్ మేనేజర్ రవీంద్రా రెడ్డి

మడకశిర మేజర్ న్యూస్ : తమ బ్యాంకు ఖాతాదా రులకు మెరుగైన , సౌలభ్య కరమైన సేవలను ఇతర బ్యాంకు ల సేవలకు దీటుగా అందిస్తూ ఖాతాదారుల మదిలో సుస్థిర స్థానాన్ని పదిలం చేసుకున్నామని అనంత గ్రామీణ బ్యాంకు రీజినల్ మేనేజర్ రవీందర్ రెడ్డి పేర్కొన్నారు . తమ బ్యాంకుల్లో ఫిక్స్ డిపాజిట్ చేసే ఖాతాదారులకు మెరుగైన వడ్డీరేట్లను అందించే ప్రచార కార్యక్రమం పై బ్యాంకు ఆవరణం లో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనంత ప్రగతి గ్రామీణ బ్యాంక్ నందు ఫిక్స్ డిపాజిట్లపై అత్యధికంగా 8.3% వడ్డీరేట్లు అందిస్తున్నామని రీజినల్ మేనేజర్ రవీంద్ర రెడ్డి తెలిపారు. జనరల్ మేనేజర్ సజీవప్ప రంగప్ప బేగార్ లు మాట్లాడుతూ అనంత గ్రామీణ బ్యాంకు ఇప్పటిదాకా 5200 కోట్లు టర్నోవర్ దిశగా పయనిస్తోంద చెప్పారు.ఈ ఆర్థిక సంవత్సరంలో 6000 కోట్ల టర్నోవర్ అభివృద్ధి దిశగా అందరూ విధిగా కృషి చేయాలని తెలిపారు. అంతే కాకుండా మా బ్యాంకు నందు వినియోగ, ఖాతాదారుల సౌలభ్య అవసరాలకు అనుగుణంగా అన్ని రకాల డిజిటలైజేషన్ సౌకర్యాలు అందుబా టులో వుంచా మన్నారు . ఈ నేపథ్యంలోనే ఫిక్స్ డిపాజిట్ ల పై నెల నెల వాయిదా రూపంలో చెల్లింపుల అవకాశం కూడా కల్పిస్తున్నామన్నారు. రుణ సౌకర్యంనూ మా బ్యాంకు అన్ని రకాలుగా వినియో గదారులకు సహాయం అందించడానికి సిద్ధంగా ఉంటుందనితెలిపారు .వినియోగదా రులు బ్యాంకు అందించే సేవలను సద్వినియోగం చేసుకోవాలని బ్రాంచ్ మేనేజర్ ప్రవీణ్ కుమార్ కోరారు.



### మున్సిపల్ కార్మికుల సమస్యలు

## పరిష్కరించకుంటే ఆందోళన ఉధృతం

### – ఈఎస్ వెంకటేష్ సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి

పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్ : మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించే వరకు ఆందోళన ఉధృతం చేస్తామని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఈ ఎస్ వెంకటేష్ హెచ్చరించారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయం ముందు చేపట్టిన నిరవధిక సమ్మె 11వ రోజులకు చేరుకుంది. ఈ సందర్భంగా కార్మికులు వినూత్న రీతిలో పొర్లు దండాలతో నిరసన తెలిపారు. అనంతరం ఈఎస్ వెంకటేష్ తో పాటు మున్సిపల్ కార్మికుల జిల్లా యూనియన్ ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా చేస్తున్న సమ్మెను ప్రభుత్వం ఎందుకు ఆలోచించడం లేదో అర్థం కావడం లేదన్నారు. పారిశుద్ధ్యం లోపించిన, ప్రజలు రోగాల బారిన పడిన, ప్రభుత్వానికి పట్టదా అని ప్రశ్నించారు. గతంలో ముఖ్యమంత్రి జగన్ తన పాదయాత్రలో ఇచ్చిన హామీలను మాత్రమే తాము డిమాండ్ చేస్తున్నామన్నారు. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని కనీస వేతనం అమలు చేయాలని సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని తాము డిమాండ్ చేస్తున్నామన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ కార్యదర్శి పైపల్లి గంగాధర్, రవాణా రంగం జిల్లా కార్యదర్శి పెదపల్లి బాబా, ఒడిసి మండల కార్యదర్శి రమణ, మున్సిపల్ కార్మికుల యూనియన్ నాయకులు పెద్దన్న, గోవిందు, నాగార్జున, నరసింహులు, సాయి, మారెక్క తదితరులు పాల్గొన్నారు.



# సాధుశెట్టి సంఘం అధ్యక్షుడిగా మంగేష్ ఎంపిక

–ఘనంగా సన్మానించిన టిడిపి నాయకులు



హిందూపురం మేజర్ న్యూస్: సాధుశెట్టి సంఘం అధ్యక్షుడిగా ఎంపికైన మంగేష్ ను తెలుగుదేశం నాయకులు శుక్రవారం నాడు సన్మానించడం జరిగింది. ఆయనకు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బాలయ్య వ్యక్తిగత కార్యదర్శి సురేంద్ర అదే విధంగా పార్లమెం ట్ ఇంచార్జ్ అంబికా లక్ష్మీనారాయణ,రాష్ట్ర కార్యదర్శి కొల్ల కుంట అంజినప్ప,పట్టణ అధ్యక్షుడు డి.ఈ. రమేష్ కుమార్,నాయకులు అమర్,డైమండ్ బాబా, బాలయ్య పిఏ బాలాజీ పాల్గొన్నారు.

# పార్టీ కార్యక్రమాల్లో లక్ష్యంకు చేరుకోండి

**– టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి**



మడకశిర మేజర్ న్యూస్ : పార్టీ అధిష్టానం నిర్దేశించి ఆదేశించిన బాబు ష్యూరిటీ భవిష్యతుకు గ్యారెంటీ కార్యక్రమం నియోజక వర్గంలో గడిచిన మూడు రోజులుగా మందకొడిగా జరుగుతోందని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమీపిస్తున్న వేళ పార్టీ శ్రేణులు కార్యోన్ములు అయ్యి నూతనత్తేజంతో పనిచేయాల్సింది పోయి గడిచిన మూడు రోజులుగా స్తబ్దతగా ఉండడం ,మంద కొండిగా పనిచేయడం భావ్యంకాదనిసూచించారు .శనివారం నుండి ప్రతి ఒక్కరు విధిగా అప్పచెప్పిన ప్రతి కార్యక్రమాన్ని విధిగా చురుగ్గా పాల్గొంటూ నిర్దేశిత కార్యక్రమంను వేగవంతంగా విజయవంతం చేయలని సూచించారు . ప్రధానంగా కన్వీనర్లు, ప్రధాన కార్యదర్శులు,క్లస్టర్, యూనిట్,బూత్, ఇంఛార్జ్ లు అందరూ ఈ నెల (జనవరి) 10 తేది లోపల 90% పూర్తిచేయలని ఆదేశించారు. ఇందులో భాగంగా మండల కన్వీనర్ల కు టెలిగ్రామ్ బాట్ యాక్సస్ ఇచ్చారు. కావున నిర్వేశించిన లక్ష్యాలను నిర్ణీత గడువులోగా మండలాల్లో వుంటున్న పార్టీ కుటుంబ సభ్యులు 90% పూర్తి చేయలన్నారు. లక్ష్య సాధనలో భాగంగా క్లస్టర్, బూత్, యూనిట్ ఇంఛార్జు, తెలుగుదేశం పార్టీ నాయకులు అన్నీ అనుబంధ సంఘాల నాయకులు అందరికీ పట్టణం లోని బాలాజీ నగర్ లో వుంటున్న తెలుగు దేశం పార్టీ కార్యాలయం లోమండలాల వారిగా జనవరి 12 తేదీ జరిగే సమీక్ష సమావేశంకు తప్పకుండ హాజరుకావాలని ఆదేశించారు.

# పథకాల రూపకర్త పిఎం మోడీ



నల్లచెరువు, మేజర్ న్యూస్ : దేశవ్యాప్తంగా ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలు రూపకర్త ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అని బిజెపి రాష్ట్ర కార్యవర్గ నాయకులు వజ్ర భాస్కర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధి లోని నల్లచెరువు సచివాలయం లో విక సిత్ భారత్ సంకల్ప అవగాహన కార్యక్ర మంలో పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వం పథకాలును ప్రజలకు వివరించారు. సమా వేశంలో కార్యదర్శి వసుంధర, అన్ని శాఖల అధి కారులు పాల్గొన్నారు.

# విద్యార్థి ఆత్మహత్య



చిలమత్తూరు, మేజర్ న్యూస్ : చిలమత్తూరు మండలం కొడికొండ పంచాయతీ దలవాయిపల్లి గ్రామానికి చెందిన నవీన్ కుమార్(20) ఆత్మహత్య చేసుకొని మృతి చెందడం జరిగింది. పూర్తి వివరాలు... నవీన్ కుమార్ హిందూపూర్ సప్తగిరి కాలేజ్ లో డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతున్నాడు. ఈ మధ్య ఇంటి వద్దనే చదువుకుంటూ ఐదవ సెమిస్టర్ పరీక్షలు రాశాడు. కానీ పరీక్షలను సరిగా రాయలేదని, పరీక్షలలో ఫెయిల్ అయితాను అని మనస్థాపానికి గురై గురువారం వారి పాత ఇంటిలో రాతిమిద్దకు టాప్ కు ఉన్న ఇనుప రింగుకు నవీన్ కుమార్ చీరతో ఉరివేసుకొని చనిపోయాడని తన తండ్రి వెంకట్ రాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని చిలమత్తూరు ఎస్సై గంగాధర్ తెలిపారు.

# ఏపిటిఎఫ్ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

చిలమత్తూరు, మేజర్ న్యూస్ : చిలమత్తూరు మండల విద్యాధికారి కార్యాలయంలో ఏపిటియఫ్-1938 సత్యసాయి జిల్లా ప్రధాన కార్యదర్శి కాలువ సురేంద్ర ఆధ్వర్యంలో ఏపిటీయఫ్-1938 మండల కమిటీ ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా సుందర్ రాజు, ప్రధాన కార్యదర్శిగా విశ్వనాథ రెడ్డి లను ఎన్నుకున్నారు. అనంతరం చిలమత్తురు ఎంపీపీ పురుషోత్తం రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ఏపిటియఫ్-1938 నూతన సంవత్సర క్యాలెండర్స్, డైరీ లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యం ఈ ఓ పద్మ ప్రియ, ఉపాధ్యులయులు రవి కుమార్, అలిముల్లా, శ్రీనివాసులు, గోపాల రెడ్డి, సురేష్ మరియు మండల ఉపాధ్యా యులు, కోడూరు సింగిల్ విండో హనుమంత్ రెడ్డి పాల్గొన్నారు.



# నేటితరం రాజకీయ నాయకులకు స్ఫూర్తి ప్రదాత వెంకటరెడ్డి

**– వైసీపీ బీసీ సెల్ రాయలసీమ జోనల్ ఇన్‌ఛార్జ్ బీసీ రమేశ్ గౌడ్**

**– సర్వజన ఆస్పత్రిలో పారిశుద్ధ కార్మికులకు చీరలు పంపిణీ**



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్** : నేటితరం రాజకీయ నాయకులకు స్ఫూర్తి ప్రదాత దివంగత నేత అనంత వెంకటరెడ్డి అని వైసీపీ బీసీ సెల్ రాయలసీమ జోనల్ ఇన్‌ఛార్జ్ బీసీ రమేశ్ గౌడ్ అన్నారు. శుక్రవారం అనంత వెంకటరెడ్డి వర్ధంతి సందర్భంగా స్థానిక సర్వజన ఆస్పత్రిలో పారిశుద్ధ్య కార్మికులకు చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, సీనియర్ నాయకులు అనంత చంద్రారెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య, జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, మేయర్ వశీం, డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కోగటం విజయ భాస్కర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా బీసీ రమేశ్ గౌడ్ మాట్లాడుతూ.. అనంత వెంకట రెడ్డి నేటితరం రాజకీయ నాయకులకు స్ఫూర్తి ప్రదాత అని, కరవు కాటకాలతో కునారిల్లుతున్న అనంత జిల్లా అభివృద్ధి కోసం తుది శ్వాస వరకు అహర్నిశలు కృషి చేశారన్నారు. నలుగురికి అన్నం పెట్టే రైతన్నల ఆకలి కేకలు రూపుమాపడం కోసం అనంత వెంకటరెడ్డి ధృఢ సంకల్పంతో రాయలసీమలోని బీడు భూములు సస్యశ్యామలం చేయడం కోసం పోరాటం చేసిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. బీడు పడ్డ అనంత నేలపై నేడు కృష్ణా జలాలు పారుతున్నాయంటే, అది చిత్తశుద్ధి నిబద్ధత కలిగిన అనంత వెంకటరెడ్డి చలువే అన్నారు.
అలాంటి మహోన్నత రాజకీయ నేతను స్ఫూర్తిగా తీసుకొని, అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి అనంత నగర అభివృద్ధికి చేస్తున్న కృషి ఎనలేనిదని రమేశ్ గౌడ్ పేర్కొన్నారు. అనంత వెంకట రెడ్డి ఆశయ సాధనకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు చింతా సోమశేఖరరెడ్డి, అమరనాథ్‌రెడ్డి, రిలాక్స్ నాగరాజు, నార్పల సత్యనారాయణరెడ్డితోపాటు జోగి రాజేంద్ర, లక్ష్మీనారాయణ, జశ్వంత్, హేమ కిరణ్, బోనాల రఫి, చంద్రాయుడు, బెస్త వెంకటేశులు, కురుబ నాగరాజు, మధు, శివానంద్, మణి, వంశీ, ఇర్షాద్, మహేశ్, బాలు, బాషా, తేజ, గణ తదితరులు పాల్గొన్నారు.

# చెక్‌పోస్టల వద్ద తనిఖీలు



**– కర్నాటక సరిహద్దు చెక్ పోస్టుల వద్ద సెబ్, పోలీసుల తనిఖీలు**

**– బళ్లారి నుంచి బెంగుళూరుకు రసీదులు, ఆధారాలు లేకుండా తరలిస్తున్న రూ. 17.95 లక్షల నగదు సీజ్**

**– ఈ మొత్తాన్ని తదుపరి చర్యల కోసం ఐ.టి శాఖకు పంపుతున్నామని సెబ్ అదనపు ఎస్పీ వెల్లడి**

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ ఆదేశాలతో కర్నాటక సరిహద్దు చెక్ పోస్టుల వద్ద సెబ్ విభాగం మరియు పోలీసులు తనిఖీలు చేపట్టారు. సెబ్ అదనపు ఎస్పీ జి.రామకృష్ణ, డి.హీరేహాళ్ ఎస్సై రంగడు యాదవ్, సెబ్ ఎస్సై వీరస్వామిల ఆధ్వర్యంలో సెబ్ , పోలీసులు ఓబుళాపురం చెక్ పోస్ట్ వద్ద తనిఖీలు చేపట్టారు. ఆసందర్భంగా బళ్ళారి నుండి బెంగుళూర్ వైపు వెళ్తున్న ఒక కారుని ఆపి తనిఖీ చేశారు. తమిళనాడు రాష్ట్రం హొసూరు జిల్లా శూలగిరిలో ఉన్న సోనాజి ఇండస్ట్రీస్, మహావీర్ ఎక్స్‌పోర్ట్ కంపెనీ యజమాని హరి రామ్ , ఇతని మిత్రుడు బెంగుళూరు రవి అరోరాలు కారులో ఉన్నారు. వీరు రూ. 17,95,000/- నగదు తీసికెళ్తున్నట్లు చెకింగ్ లో వెలుగు చూసింది. సదరు డబ్బుకు వారు ఎలాంటి బిల్లులు చూపించకపోవడం వల్ల ఆ డబ్బుని సీజ్ చేశారు. తదుపరి చర్యలలో భాగంగా ఈ మొత్తాన్ని ఐ.టి శాఖకు పంపుతున్నామని సెబ్ అదనపు ఎస్పీ వెల్లడించారు.



# అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని బీసీ స్టడీ సర్కిల్ సంచాలకులు కుష్బూ కొఠారి విద్యార్థులకు సూచించారు. నగరంలోని బీసీ స్టడీ సర్కిల్ లో గ్రూప్ 1 ఉచిత శిక్షణ తరగతులను శుక్రవారం నుండి ఆమె ప్రారంభిం చారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన కుష్బూ కొఠారి మాట్లాడుతూ శిక్షణ తరగతులు సద్వినియోగం చేసుకొని ప్రతి ఒక్కరు ప్రభుత్వ ఉద్యోగం పొందాలని ఆకాంక్షించారు. రెండు నెలల పాటు జరిగే ఈ కార్యక్రమం హాజరు 75% ఉంటే మీకు ఉపకార వేతనాలు స్టడీ మెటీరియల్ ప్రభుత్వం అందజేస్తుంది అన్నారు. . కార్యక్రమంలో బిసి స్టడీ సర్కిల్ సిబ్బంది కోఆర్డినేటర్ రవీంద్ర అకౌంటెంట్ వెంకటసుబ్బయ్య లైబ్రరీన్ శ్రీనివాసులు, కంప్యూటర్ ఆపరేటర్ జయప్రకాష్ నాయుడు, సిబ్బంది పాల్గొన్నారు.

# కర్ణాటక మద్యం సీజ్..



బుక్కపట్నం మేజర్ న్యూస్ : బుక్కపట్నం మండలం కృష్ణాపురం గ్రామంలో బెల్ట్ షాప్ ల ద్వారా మద్యం అమ్ముతున్నారు అనే సమాచారం మేరకు బుక్కపట్నం ఎస్సై నరసింహుడు తన సిబ్బంది కలసి కృష్ణాపురం గ్రామంలో బెల్ట్ షాప్లపై దాడి చేసి పెద్ద వెంకటేష్ కుమారుడు ఎం రవి అనే వ్యక్తి ఇంటి దగ్గర కర్ణాటక మద్యం పెట్టుకొని అమ్ముతుండడం గమనించి అతడిని పట్టుకోగా అతని వద్ద 90 ఎం ఎల్ గల 62 టేట్రా పాకెట్స్ , 2 ఫుల్ బాటిల్స్ కర్ణాటక మద్యం సీజ్ చేసి నింది తుని అరెస్టు చేసి అత నిపై కేసు నమోదు చేస్తున్నట్లు ఎస్సై తెలియజేశారు.

# బెలుగుప్పలో ఏపీటీఎఫ్-1938 క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ..

బెలుగుప్ప, మేజర్ న్యూస్ : ఉపాధ్యాయ సంఘం ఏపీటీఎఫ్- 1938 బెలుగుప్ప మండల శాఖ ఆధ్వర్యంలో మండల విద్యాశాఖ కార్యాలయం ఆవరణంలో మండల విద్యాశాఖ అధికారులు మల్లారెడ్డి, హరికృష్ణ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటప్రసాద్ ఏపీటీఎఫ్ 1938 క్యాలెండర్ డైరీ కాలమాని స్టిక్కర్ల ను ఆవిష్కరించారు. ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో ఏపీటీఎఫ్ 1938 ఉపాధ్యాయ సంఘం ఎప్పుడు ముందుంటుందని ఎఫ్ఎటిఎఫ్ 1938 జిల్లా అదనపు కార్యదర్శి హనుమంతు నాయక్, జిల్లా కార్యదర్శి మద్దిలేటి పేర్కొన్న అనంతరం ఎంఈఓ లు మల్లారెడ్డి, హరికృష్ణ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట ప్రసాద్ ఏపీటీఎఫ్ 1938 క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ 1938 జిల్లా ప్రధాన కార్యదర్శి వజీర్ బాషా, జిల్లా అదనపు సహాయ కార్యదర్శి హనుమంతు నాయక్, జిల్లా కార్యదర్శి మద్దిలేటి, మండల అధ్యక్షులు చెన్నబసయ్య, మండల ఉపాధ్యక్షులు రామస్వామి, తదితరులు పాల్గొన్నారు



# ఘనంగా నారాయణార్యారూడ స్వాములవారి 50వ ఆరాధన రథోత్సవం..



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని విరుప పల్లి గ్రామంలో వెలసిన సద్గురు నారాయణార్యరూడ స్వామి వారి 50 వ ఆరాధన ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. సద్గురు రాంపురం ఎర్ర తాత గురు పరంపరలో ఒకరుగా ఆధ్యాత్మిక, కాలజ్ఞాన బోధనలను భక్తులకు ఉపదేశిస్తూ కీర్తి గడించారు. తన మహిమలను ఈ ప్రాంతంతో పాటు కర్ణాటకలోను చూపుతూ సద్గురువుగా మారారు. విరుపాపల్లిలో 1973లో పరమ పదించడంతో ఆయన సమాధి చుట్టూ భక్తులు ఆలయాన్ని నిర్మించారు, అప్పటినుంచి ప్రతి ఏటా 50 సంవత్సరాలుగా ఆరాధన పూజలు, రథోత్సవం వైభవంగా నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా శుక్రవారం రథోత్సవం నిర్వహించారు. మార్గశిర మాసం బహుళ నవమి శుక్రవారం స్వామివారి 50వ ఆరాధన ఉత్సవాన్ని ట్రస్ట్ నిర్వహికుడు మరాచి సూర్యనారాయణ స్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. రథోత్సవం సందర్భంగా ఆలయంలో తొలత స్వామి మూలవిరాట్ కు మహిమాన్విత ఉయ్యాలకు జరిగే గంగపూజ, పంచామృత అభిషేకం పూజా కార్యక్రమంలను మర్తాడు మఠాధ్యక్షుడు జ్ఞానమూర్తి స్వామి, దివంగత భీమ్ రెడ్డి సోదర కుటుంబ సభ్యుల చేత నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం రాత్రికి ఆలయ కమిటీకి చెందిన గ్రామ బృందలతో కలిసి జిల్లా స్థాయి భజన పోటీల్లో నిర్వహించడం జరుగుతుంది అని మఠం సభ్యులు తెలిపారు. జడ్పిటిసి సభ్యురాలు కుమ్మతిమమత త్రిలోక్ రెడ్డి దంపతులు దాతలుగా 5000 ,4000, 3000, 2000 రూపాయలు చొప్పున మొదట ఐదు స్థానాల్లో నిలిచిన భజన బృందాలకు ప్రోత్సాహక బహుమతులు ప్రధానం చేయుచున్నారు ఆలయ ప్రాగాణంమంతా వచ్చిన భక్తులతో కిటికీటలాడుంది వచ్చిన భక్తులు స్వామివారి దర్శించుకుని మొక్కలు తీర్చుకున్నారు వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

### పేదలకు మెరుగైన వైద్యం అందించాలన్నదే

# జగనన్న ఆరోగ్య సురక్ష లక్ష్యం – ఎంపీపీ



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : బెలుగుప్ప గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత కార్యక్రమం శుక్రవారం మండల ప్రజా పరిషత్ ఆవరణంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎంపీపీ పెద్దన్న, సర్పంచ్ సాలిబాయి, ముఖ్య అతిథిగా పాల్గొనగా ఎంపీడీవో రామచంద్ర, డాక్టర్ కార్తీక్ రెడ్డి, డాక్టర్ చంద్రశేఖర్ నాయక్, డాక్టర్ ప్రియాంక, ఎంఈఓ మల్లారెడ్డి, ఈఓఆర్డి మాధవరెడ్డి, పంచాయతీ సెక్రెటరీ వెంకటేశులు, ఉప సర్పంచ్ పాతన్న ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ ప్రతీ పేదవాడికి మెరుగైన వైద్యం ఉచితంగా అందించాలనే లక్ష్యంతోనే రాష్ట్ర ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత కార్యక్రమం కార్యక్రమాన్ని చేపట్టిందని, వైద్యుల సలహాలను పాటించి, ప్రజలు సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం వైద్యానికి, విద్యకు, ఎంతో ప్రాధాన్యమిస్తోందన్నారు. 'ఫ్యామిలీ డాక్టర్ ద్వారా సచివాలయాల పరిధిలో రోగుల ఇళ్లకు వెళ్లి ప్రజల ఆరోగ్య సమస్యలను తెలుసుకుంటోందని, వారి వ్యాధులను గుర్తించి తగిన వైద్యం అందిస్తోందని అన్నారు. ప్రతి పేదవాడికి ఇంటి చెంతనే వైద్యం అందిం చాలనే బృహత్తర లక్ష్యంతో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. ఎంతో ఖరీదైన వైద్యాన్ని ఈ శిబిరాలలో నిపుణులైన వైద్యులతో ఉచితంగా జగన్ మోహన్ రెడ్డి అందిస్తున్నారని, కార్యక్రమాన్ని ప్రజలు వినియోగించుకుంటున్నారన్నారు. అనంతరం డాక్టర్ కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ కింద ఒక కుటుంబానికి ఐదు లక్షలు నుంచి 25 లక్షలకు పెంచడం జరిగిందని ఎవరికన్నా అనారోగ్యానికి గురైన పెద్ద చికిత్సలకు పోయి రావడానికి ప్రయాణ ఖర్చులను ప్రభుత్వమే భరిస్తుందని తెలిపారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో మొత్తం 308 మందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించామని అనారోగ్యంతో ఉన్న వారికి మందులు ఉచితంగా అందించడం జరిగిందని మెరుగైన వైద్య చికిత్సలు నిమిత్తం ఒకరిని అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి పంపించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ నాయకులు, వైద్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది, ఆశ వర్కర్లు వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.





### ముఖ్యమంత్రి వైయస్ జగన్ పాలనలో...

# రాజకీయ వివక్షకు తావు లేకుండా సంక్షేమ పథకాల అమలు

**– ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వర్ రెడ్డి**

ఉరవకొండ, మేజర్ న్యూస్ : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఒక గొప్ప ప్రజాస్వామ్యవాది అని, రాజకీయ వివక్షకు, కుల మతాలకు తావు లేకుండా, దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రవ్యాప్తంగా సంక్షేమ పథకాల అమలుకు కృషిచేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ నిరుపేదల గుండెల్లో సుస్థిర స్థానాన్ని పదిలం చేసుకున్నారని మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి కొనియాడారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణంలో పింఛన్ పెంపు వారోత్సవాలు ఎంపీడీవో అమృతరాజ్ అధ్యక్షతన నిర్వహించగా, మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ పాదయాత్రలో భాగంగా ప్రతిపక్ష నేత హోదాలో వైయస్ జగన్ రాష్ట్ర ప్రజలకు పలు హామీలను ఇచ్చారని, అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోపు ఇచ్చిన హామీల్లో 99 శాతం అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్ కే దక్కుతుందన్నారు. అధికారం చేపట్టిన తొలినాళ్ళ లో రాష్ట్రంలో ఆర్థిక సంక్షోభం నెలకొందని, అయినప్పటికీ ముఖ్యమంత్రి జగన్ నిరుపేదల సంక్షేమమే లక్ష్యంగా పారదర్శక పాలన అందించారని గుర్తు చేశారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు వృద్ధాప్య, వితంతు, చేనేత, దివ్యాంగ పింఛన్లను రూ 3 వేలకు పెంచుతానని ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారని తెలిపారు. రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఎదురైన సంక్షేమ పథకాలు ఎక్కడ ఆపకుండా అమలు చేస్తున్నారని కీర్తించారు. ఒక ఉరవకొండ మండలానికి 10,645 పింఛన్లకు ప్రతి నెల రూ. 3 కోట్ల 13 లక్షల 38 వేలు ఖర్చు చేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని రకాల సంక్షేమ పథకాలకు రూ. 85 వేల కోట్లు నిధులను వెచ్చించినట్లు గుర్తు చేశారు. పింఛన్ లబ్ధిదారులకు సమాజంలో ముఖ్యమంత్రి జగన్ ఎంతో గౌరవాన్ని పెంచినట్లు తెలిపారు. ఆయనకు లబ్ధిదారులు రుణపడి ఉన్నారని, వైయస్ జగన్ కు అండగా ఉండి ఆయన రుణం తీర్చుకోవాలని లబ్ధిదారులను మాజీ ఎమ్మెల్యే కోరారు. వాలంటీర్ల నియామకం, సచివాలయ వ్యవస్థ ఏర్పాటుతో రాష్ట్రంలో గ్రామ స్వరాజ్యం తీసుకొచ్చినట్లు కీర్తించారు. మహిళా సంఘాల రుణాలను మాఫీ చేస్తానని గత ఎన్నికల్లో చంద్రబాబు మహిళలను మోసం చేశారని విమర్శించారు. ఇప్పటికే రూ. 25వేల కోట్ల మహిళా సంఘాల రాలను ఆసరా పథకం ద్వారా వైయస్ జగన్ మాఫీ చేశారని, మిగిలిన రూ. 6. 5కోట్ల రుణాలను జనవరి చివరల్లో జమ చేస్తున్నట్లు చెప్పారు. పట్టణంలో నిరుపేదల ఇళ్ల పట్టాల పంపిణీ కోరుతూ వైకాపా ఆధ్వర్యంలో ఎన్నో పోరాటాలు చేసి, ఇంటి పట్టాల సాధనకు కృషి చేసినట్లు పేర్కొన్నారు. ఇప్పటికే పట్టణంలో మూడు వేల ఇంటి నివాస స్థలాలు మంజూరు చేసినట్లు తెలిపారు. కోర్టు వివాదమున్న ఇంటి పట్టాల సమస్యను పరిష్కరించి 900 మందికి రెండు దపాలుగా పట్టాలు పంపిణీ చేసినట్లు చెప్పారు. త్వరలో మిగిలిన 300 మంది లబ్ధిదారులకు ఇంటి పట్టాలు ఇవ్వనున్నట్లు భరోసా ఇచ్చారు. రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ అమలులో భాగంగా నిరుపేదల జీవితాల్లో వెలుగు నింపిన ఘనత వైఎస్ జగన్ దేననీ కొనియాడారు. లబ్ధిదారుల తో కలిసి ముఖ్యమంత్రి జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగిస్తున్న వైఎస్ జగన్ కు ప్రజలు అండగా నిలవాలని, రానున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ మరోసారి ఆశీర్వదించాలని మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్ రెడ్డి లబ్ధిదారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వెలిగొండ నరసింహులు, వైస్ ఎంపీపీ శ్రీనాథ్ రెడ్డి, జడ్పిటిసి పార్వతమ్మ, రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్లు కౌడికి గోవిందు, జోగి వెంకటేశులు, ఎంపీటీసీలు ఈడిగ ప్రసాద్, వన్నూర్ సాబ్, ఉప సర్పంచ్ వన్నప్ప, పార్టీ పంచాయతీరాజ్ విభాగం జిల్లా అధ్యక్షులు బసవరాజ్, పార్టీ పట్టణ అధ్యక్షులు ఏసీ ఎర్రి స్వామి, రాకెట్ల అశోక్ కుమార్, పార్టీ సమన్వయకర్త మూలగిరి పల్లి ఓబన్న, మాజీ జెడ్పిటిసి తిప్పయ్య, వడ్డే ఆంజనేయులు, పీఏసీ చైర్మన్ వడ్ల షేక్షావలి, వడ్డే ఆంజనేయులు, ఈఓఆర్డి చంద్రమౌళి, ఉరవకొండ పంచాయతీ కార్యదర్శి గౌస్ సాహెబ్, సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు.

# రాయలసీమ బలిజ మహా సంఘం నూతన అధ్యక్షులు శంకరయ్యకు సన్మానం

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : రాయలసీమ బలిజ మహా సంఘం అభివృద్ధికి తమ వంతు తోడ్పాటు ఎప్పుడూ ఉంటుందని జనసేన జిల్లా అధ్యక్షులు, అనంతపురము అర్బన్ ఇంచార్జ్ టి.సి.వరుణ్ అన్నారు. ఇటీవల నూతనంగా రాయలసీమ బలిజ మహా సంఘం జిల్లా అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన శంకరయ్యను శుక్రవారం వారి స్వగృహంలో శుక్రవారము టి సి వరుణ్, టి సి కిషోర్, జగదీష్, రమణ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శంకరయ్య పుష్పగుచ్చం అందజేసి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. బలిజల ఐక్యతలో రాయలసీమ బలిజ మహా సంఘం పాత్ర ఎంతో గణనీయమైందని పేర్కొన్నారు. సంఘం అభివృద్ధికి, బలిజల అభ్యున్నతికి ఎప్పుడు కృషి చేస్తూ ఉంటామని తెలిపారు. కార్యక్రమంలో జనసేన నగర అధ్యక్షులు పొదిలి బాబురావు, జిల్లా ప్రధాన కార్యదర్శి పత్తి చంద్రశేఖర్, జిల్లా



కార్యదర్శులు రాపా ధనుంజయ్, కిరణ్ కుమార్, అవుకు విజయకుమార్, ముప్పూరి కృష్ణ, నగర సంయుక్త కార్యదర్శిలు నెట్టిగంటి హరీష్, ఆకుల అశోక్, కార్యక్రమాల కమిటీ సభ్యులు వెంకటేష్(పాములరాయి) నాయకులు మార్కెట్ శివ, రవి కుమార్, విజయ్ దేవరయల్, ఇతరులు పాల్గొన్నారు.